# కర్నూలు । నంద్యాల వార్త

12 జనవరి 2023 గురువారం పేజీలు 4


## సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు తెలియపరచాలి..



**కర్నూలు, జనవరి 11, ప్రభాతవార్త :** మన దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియపర్చాల్సిన బాధ్యత మన పై ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం నగరంలోని ఎన్ ఆర్ పేట లోని భాష్యం ఉన్నత పాఠశాలలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు టీజీ కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల జడ్. ఈ.వో. అనిల్ కుమార్, భాష్యం లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ అనురాధ తో పాటు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని పాఠశాలల్లోని చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో అందరినీ అలరించారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా సాంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులను టీజీ అభినందిస్తూ చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రంగవల్లుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి టీజీ వెంకటేష్ తన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే సంక్రాంతి పండుగ శోభ ఉట్టిపడేలా పాఠశాల బోధన బోధ నేతర సిబ్బందితో కలిసి రాజ్యసభ మాజీ సభ్యులు భోగిమంటను వెలిగించి సంక్రాంతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేశారు. సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు టీజీ వివరిస్తూ సరిగ్గా ఇదే సమయంలో రైతులు పండించిన పంటల ధాన్యం ఇంటికి వస్తుందని, ఈ నేపథ్యంలో సంక్రాంతి పర్వదినాన్ని రైతులు అత్యంత ఘనంగా నిర్వహిస్తారని తెలియ చేసారు. ఈ సందర్భంగా టీజీ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

- విన్యాసాల డూ..డూ..బసవన్నా..
- అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు..
- ఆదరణ లేక వలసపోతున్న కళాకారులు..
- గ్రామీణ ప్రాంతాల్లో తగ్గిన బసవన్నల జోరు..
- సంక్రాంతికి ప్రత్యేకం గంగిరెద్దుల విన్యాసం..

"డూ.డూ బసవన్నా ఇటు రారా బసవన్నా..అమ్మవారికి దండం పెట్టు.. అయ్యగారికి దండం పెట్టు.. మునుసుబు గారికి దండం పెట్టూ రారా బసవన్నా.. దారా బసవన్నా"..

"గంగిరెద్దులాట మన సంస్కృతిలో ఓ భాగం.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దులాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి.. గంగిరెద్దుల సందడి.. డూడూ బసవన్నాల విన్యాసాలతో గ్రామాలు సందడిగా మారుతోంది.. సరదా సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోష పెట్టే మేళగాళ్లు కనుమరుగవుతున్నారు.. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం.. ప్రస్తుతం చాలా అరుదుగా దర్శనమిస్తోంది.. గంగిరెద్దులను ఆడించే కుటుంబాలు ఇతర ప్రాంతాలకు ఉపాధిని వెతుక్కోవడంతో క్రమంగా ఈ సాంప్రదాయం కనుమరుగవుతోంది..

• వివరాలు 2లో

**కోసిగి, ప్రభాతవార్త :**



# కనుమరుగవుతున్న.. డూ.డూ.. బసవన్న..!



## ప్రేమ ఎంత మధురం.. వాస్తవాలు అంత కఠినం..!

- జర్నలిస్టుల మన్ననలకై వైసిపి సర్కస్ ఫీట్లు
- ఎమ్మెల్యేలే స్వయంగా భోజనాలు వడ్డన
- బాగోగులపై భరోసా కల్పించే ప్రయత్నం

**ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న వైసిపికి సడెన్‌గా జర్నలిస్టులపై ప్రేమ పుట్టుకొచ్చింది. తమ నాలుగేళ్ల పాలన కాలంలో ఎప్పుడు పాత్రికేయులను పలకరించని పాలకులకు అనూహ్యంగా ప్రేమొ చ్చింది. వైసిపి రీజనల్ కోఆర్డినేటర్లు సారథ్యంలో ఆహా అనిపించే వంటకాలతో గెట్‌టుగెదర్ అంటూ ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కార్యక్రమం కవరేజ్ అవసరం లేదని కేవలం పాత్రికేయుల బాగోగులు తెలుసుకోవడానికంటూ వేదికపై ఆశీనులైన ప్రజాప్రతినిధులు సెలవిచ్చారు.**

**కర్నూలు బ్యూరో,ప్రభాతవార్త :**

షరామామూలే కదా అన్నట్లు జర్నలిస్టులు తమ చిరకాల కోర్కెలు నాయకుల దృష్టికి తెచ్చారు. అందరికి అక్రిడియేషన్‌లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయండని అడిగారు. తమిళనాడు ప్రభుత్వం వలే సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ సీ ౹౦ అమలు చేయాలని కోరారు. ఉన్నపళంగా కార్యక్రమం జర్నలిస్టుల సంక్షేమం పట్ల ఆదరణ చూపడం యావత్తు పాత్రికేయ లోకాన్ని విస్మయానికి గురిచేసింది. నేతలు తామే స్వయంగా ప్రేమతో భోజనాలు వడ్డించిన వాస్తవ పరిస్థితులు మాత్రం కఠినమే అనేది అందరికి తెలిసిన యదార్థమే. అందుకే కాబోలు పికె టీమ్ రాష్ట్రవ్యాప్తంగా అసంతృప్తి వర్గాలను మచ్చిక చేసుకునే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. జిల్లా వైసిపి యంత్రాంగంతో నిమిత్తం లేకుండా పికె టీమ్ ప్రోగ్రాం ప్లాన్ చేస్తుండడం గమనార్హం. సాధారణ ఎన్నికల వేడి ఒకవైపు రోజురోజుకు పుంజుకుంటున్న ప్రతిపక్షాల జోరు. మరోవైపు వెరసి వైసిపి నాయకులను కలవరానికి గురిచేస్తున్నట్లు తెలుస్తుంది. అన్ని వర్గాలను దగ్గర చేసుకునే క్రమంలో బుధవారం కర్నూలులోని జర్నలిస్టులకు వైసిపి రీజనల్ కోఆర్డినేటర్లు,ఎమ్మెల్యేలు గెట్‌టుగెదర్ స్థానిక రాజధార్ ఖాన్ స్వగృహంలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయులు వైసిపికి వ్యతిరేకం కావడం,మైనార్టీల హామీలు అరకొర నెరవేరడం,యువతకు ఉపాధి కల్పన లేకపోవడం,మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రద్దు చేయడం,జర్నలిస్టుల సంక్షేమం పట్టకపోవడం ఇలా వివిధ కారణాలతో అన్నివర్గాల నుండి వైసిపి సర్కార్‌పై తీవ్ర వ్యతిరేకత వస్తుంది. రాష్ట్రంలో రోడ్‌షోలు,ర్యాలీలు నిర్వహించ కూడదని 1861చట్టాన్ని సవరించి జీఓ 1ని ప్రభుత్వం ఇటీవల తీసుకురావడంతో రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ భగ్గుమంటున్నాయి. అంతట నిరసన సెగలు రేగడంతో ఫోర్త్ ఎస్టేట్‌ను మచ్చిక చేసుకునేందుకు వైసిపి సర్కార్ ఫీట్లు మొదలెట్టింది. జర్నలిస్టుల కనీస హక్కు అయిన అక్రిడేషన్‌ను కూడా ఇవ్వకుండ వైసిపి సర్కార్ పత్రికా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయా పత్రిక సంఘాలు ఆది నుండి గగ్గోలు పెడుతున్న సంగతి విధితమే. ఇదిలా ఉంటే వైసిపి నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాస్తవాలను వక్రీకరించకుండా సంబంధంలేని అంశాల్లో ప్రజాప్రతినిధులను బ్లేమ్ చేయకుండా ఉన్నది ఉన్నట్టు రాయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని మరలా వైసిపి ప్రభుత్వం వస్తే యధావిధిగా అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వేరే ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయని అన్నారు. జర్నలిస్టులందరికి ఇంటిస్థలాలు, ప్రెస్‌క్లబ్ ఏర్పాటు, జగన్నాథ గట్టుపై ఇంటి స్థలాల సమస్యను తప్పకుండ పరిష్కరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. పత్రికల మనుగడకు ప్రభుత్వ ప్రకటనలు ముఖ్యమని జర్నలిస్టులు కోరగా నాయకులు సమాధానాన్ని దాటవేశారు. గత మూడు సంవత్సరాల నుండి జర్నలిస్టుల సంక్షేమం పట్టని ప్రభుత్వం ఇప్పుడు జర్నలిస్టులను ఆదుకుంటామని ప్రేమ వలకబోయడం శోచనీయం. వైసిపి రీజనల్ కోఆర్డినేటర్లు,మాజీ మంత్రి ఎం అమర్‌నాథ్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బివై రామయ్య,ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు,ఎమ్మిగనూరు ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్,చెన్నకేశవరెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి,వైసిపి కార్పొరేటర్లు ప్రశాంత్,కిషోర్‌టీం తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో మిగిలిన ఎమ్మెల్యేలు గైర్హాజరు అయ్యారు.

## 'ఇదేం ఖర్మ'తో జనంలోకి 'దేశం'



: పట్టణంలో ముమ్మరంగా టిడిపి ఇన్‌చార్జి ప్రచారం
: ప్రబుత్వ విదానాలను జనంకు వివరిస్తున్న దర్మారం
: వైకాపా పాలనను సాగనంపేదాకా ఇదే చైతన్యం
: నేను మీవాడిని నమ్మకం పెట్టాలంటూ మద్దతు

**డోన్, జనవరి 11, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఇదేం ఖర్మ' కార్యక్రమం డోన్ పట్టణంలోనూ ముమ్మరంగా కొనసాగుతోంది. టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి ఆద్వర్యంలో ఆ పార్టీ ముఖ్యనాయకులు బుదవారం డోన్ పట్టణంలోని మెయిన్‌బజార్‌లో నిర్వహించిన ఇదేం ఖర్మకు ప్రజలనుంచి మంచి స్పందన కనిపించింది. ఇప్పటివరకు పల్లెల్లో చేపట్టిన కార్యక్రమాలు ఒక విదం అయితే పట్టణంలోని ప్రధాన రహదారుల్లో దర్మారం ఆద్వర్యంలో సాగుతున్న ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం చూసేవారిలో ఒక చర్చను లేవనెత్తిందనడంలో సందేహం లేదు. దర్మారం ఆద్వర్యంలో పార్టీ ముఖ్యనేతలైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, పట్టణ అద్యక్షులు సిఎం శ్రీనివాసులు, టిడిపి యూత్ లీడర్ మన్నె గౌతంరెడ్డి, మండల అద్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు, జలదుర్గం విష్ణువర్దన్, నాగేంద్ర, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు గంధం శ్రీనివాసులు, కన్నపుకుంట మదుసూదన్‌రెడ్డి, జిలేబి ధను తదితరులు ఇదేంఖర్మ కరపత్రాలను ప్రతి ఒక్కరికి ఇస్తూ ప్రభుత్వ విదానాలను ఎంతో ఓపికతో వివరించసాగారు. ఐటిఐవద్దనుంచి కొత్తబస్టాండ్, స్టేట్‌బ్యాంక్, కంబాలపాడు సర్కిల్, పాతబస్టాండ్ మీదుగా వినాయక గుడివరకు ప్రతి షాపు, కార్యాలయం, నివాసం దగ్గరకు వెళ్లి విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న విదనాలను వివరించడంతోపాటు సంక్షేమ పథకాలను జనం డబ్బును ఏవిదంగా లాక్కొని తిరిగి జనానికి ఏవిదంగా ఇస్తుందో వివరిస్తూ తనకు మద్దతు పలకాలని సుబ్బారెడ్డి ప్రజలను కోరారు. తనకు మద్దతు తెలపాలని కోరడంతోపాటు కార్యక్రమానికి సంఘీభావం తెలిపినట్లుగా ప్రతి ఒక్కరితో టిడిపి సెల్‌కు మిస్డ్‌కాల్ ఇప్పిస్తూ తనదైన శైలిలో ప్రచారాన్ని చేపట్టారు. తనపై నమ్మకం ఉంచాలని నేను మీవాడిని స్థానికుడిని అంటూ జనం మద్దతు కోరుతూ కరపత్రాలను ప్రతి ఒక్కరికి స్వయంగా అందజేస్తూ కనిపించిన ప్రతి ఒక్కరిని మాటమంతీ కలుపుతూ పర్యటనను ఉదయంనుంచి సాయంత్రందాకా చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డె మాదవరాజు, సిలీకేబుల్ కిరణ్, పీరా తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బతకాలంటే సిద్దేశ్వరం వద్ద ఐకాన్ వంతెన కాదు బ్యారేజి కం వంతెన నిర్మించాలి

- ముఖ్యమంత్రులు కేసిఆర్, జగన్‌మోహన్‌రెడ్డి కళ్ళు తెరవండి
- నీళ్ళు సముద్రం పాలు కాకుండా నిల్వ ఉండే ప్రాజెక్టులు కట్టండి
- రాయలసీమలో చీకటి నుంచి వెలుగు తెప్పించండి
- శ్రీశైలం ప్రాజెక్టును నమ్మి 40 ఏళ్ళుగా దగా పడ్డాం
- రాయలసీమకు నికరజలాలు అంథించండి
- ఛలో సిద్దేశ్వరం జయప్రదం చేయండి
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



**నంద్యాల, జనవరి 11,ప్రభాతవార్త:** రాయలసీమ రైతన్నలు బతకాలంటే సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెనకు బదులు బ్యారేజ్ కం వంతెన నిర్మించాలని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల సోభా లాడ్జీలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాయలసీమ రైతన్నలు సాగునీటికి పడుతున్న కష్టాలను కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం రూ.12 వేల కోట్లతో రెండు రాష్ట్రాల మధ్య కడుతున్న ఐకాన్ బ్రిడ్జికి వ్యతిరేకులం కాదన్నారు. రాయలసీమ రైతన్నలను దృష్టిలో దృష్టిలో పెట్టుకొని సిద్దేశ్వరం వద్ద బ్యారేజి కం వంతెన ఏర్పాటు చేస్తే రెండు రాష్ట్రాల రైతన్నలు బాగుపడుతారని అందువల్లే బ్యారేజి కం వంతెన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రా ముఖ్యమంత్రులు కేసిఆర్, జగన్‌మోహన్‌రెడ్డి కళ్ళు తెరచిబ్యారేజి నిర్మాణానికి సహాకరించాలన్నారు. రాయలసమ గడ్డ నేతలకు పదవుల గడ్డ అనే పేరు తెచ్చుకోవద్దని హితవు పలికారు. రాయలసీమకు వచ్చిన ఈఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవకాశం చేజారితే మార్గం కనపడకుండా మూసుకొని పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ నెల 28న చేపట్టిన ఛలో సిద్దేశ్వరం జయప్రదం చేయాలన్నారు. ఈఈ సమావేశంలో కామిని వేణుగోపాల్‌రెడ్డి, ఆర్.వి.ఎస్. కష్ణ, డా.పేరశ్రీధర్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనువాసరెడ్డి, సీనియర్ నాయకులు చింతల సుబ్బరాయుడు, డా.వెంకటరామిరెడ్డి, ఎం.ఆర్.పి.ఎస్. జిలా అధ్యక్షులు ఎన్ లక్ష్మణ్, బీసి సంఘం నాయకులు నాగశేషులు, పెద్దబాబు, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లు సౌకర్యావంతంగా ఉండాలి

**శ్రీశైలంప్రాజేక్టు, జనవరి11, ప్రభాతవార్త:** పిబ్రవరి 11 నుండి 21 వ తేది వరకు శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో జరుగనున్నా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు భక్తులకు సౌకర్యావంతంగా ఉండాలని శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న ఆదికారులను ఆదేశించారు. ఈ సందర ్భంగా కృష్ణదేవరాయ గోపురం, నాగులకట్ట, అమ్మవారి ఆలయం, కల్యాణమండపం, శ్రీస్వామివారి నిత్య కల్యాణ మండప ప్రాంగణం మొదలైన వాటిని విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వి.వి.ఐ.పిలకు, వి.ఐ.పిలకు, భక్తులకు దర్శనాలు, క్యూలైన్లు, అయా ప్రాంతాల్లో ఏర్పాట్లలో లొటులేకండా సరిచూడలని ఇంజనీరింగ్ అదికారులకు తెలిపారు. ఈ పరిశీలనలో ఈఈ రామకృష్ణ, ఆలయ సహయ కార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసు, డిఈఈ నరసింహరెడ్డి, పిఆర్ఓ టి.శ్రీనివాసరావు, రెవిన్యూ విబాగపు పర్యవేక్షకులు అయ్యన్న, దర్మకర్తల మండలి సభ్యులు మేరాజోత్ హనుమంతునాయక్ పాల్గోన్నారు.



## సమయానికి ముగ్గురే ఉద్యోగులు..






**తుగ్గలి, జనవరి 11, ప్రభాతవార్త :** మాదే ఆఫీసు..మా ఇష్టం..వచ్చిన సమయానికి..మేము వెళ్తాం..మమ్మల్ని ఎవ్వరేం చేయలేరు..అని ఉదయం 10.40గంటలైనా సచివాలయానికి ఉద్యోగులు రాని సంఘటన మండల పరిధిలోని పగిడిరాయి సచివాలయంలో చోటు చేసుకుంది. ఉదయం 10.40గంటలైనా సచివాలయానికి ముగ్గురే..ముగ్గురు.. ఉద్యోగులు హాజరయ్యారు. వారిలో డిజిటల్,వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఏఎన్ఎం మాత్రమే సమయానికి హాజరయ్యారని మిగిలిన శాఖల ఉద్యోగులు సమయానికి రాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిఇస్తున్నాయంటే ఆ శాఖల అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చని ఆ గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుండ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వివిధ పనులపై వచ్చిన ప్రజలు వాపోతున్నారు. వివిధ పనులపై సచివాలయానికి వచ్చిన గ్రామస్తులు సమయానికి సచివాలయానికి సిబ్బంది రాక ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయమే కదా తమకు ఇష్టం వచ్చిన సమయానికి రావచ్చన ధీమాతో సచివాలయ ఉద్యోగులు ఉండటం ఆశ్చర్యానికి గురి చేస్తోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పర్యవేక్షించి పూర్తిస్థాయిలో విచారించి సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

# తవ్వకాలకు సూత్రదారి అ లక్ష్మి నరసింహుడేనా..?

**శ్రీశైలంప్రాజేక్టు,జనవరి11,ప్రభాతవార్త** శ్రీశైలం మల్లన్న చెంత అక్రమ, అనుమతులు లేని ఎర్రమట్టి తవ్వకాలకు సూత్రదారి అహోబిలం అ లక్ష్మి నరసింహుడేనా....? అ స్వామివారు భక్తుడు తనవాడా,పరాయివాడా అని చూసి వరాలు ప్రసాదిస్తాండంటా....? భక్తులు స్వామివారికి అనుకున్నంతమేరకు ముడుపులు చెల్లిస్తే బంగారు పల్లేంలో తీర్థప్రసాదాలు,నచ్చకపోతే నేను భగవంతుడను నేనే చెప్పిందే అచరించాలి నేను అగ్రహిస్తే అపశకునం జరుగుతుందని భక్తులకు చివాట్లు పెడతాడట...? ఈక్రమంలోనే భక్తులు ఈ స్వామి అనుగ్రహానికి ప్రణమిల్లుతారంటా...? ముడుపులు సమర్పించేందుకు భక్తులు ఆ స్వామివారు శాంతంగా ఉన్నాడా...? పూనకంలో ఉన్నాడా...? అని తెలుసుకోని మరి ఆ స్వామి దర్శనబాగ్యం కొరకు వెళతారంటా...? ఈక్రమంలోనే శ్రీశైలక్షేత్రంలో ఎగువ బాగానా రమారమి నాలుగు కీలోమీటర్ల దూరంలో కోడేలమెట్ట సమీపంలో ఎర్రమట్టిని యద్దేచ్ఛగా జేసిపితో త్రోవ్వుతూ ట్రిప్పర్ల ద్వారా తరలిస్తూ దేవస్థానం గుత్తేదారుడు సోమ్ము చేసుకుంటుటే తమకు ఏమిపట్టదన్నట్లుగా అటవిశాఖ చోద్యం చూస్తుండడం శ్రీశైలక్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.ఈక్రమంలోనే చెట్లను రక్షించండి పర్యావరణాని కాపాడండి అనే నినాదంకు అటవిశాఖ తూట్లు పోడిచినట్లేనా...?జేసిపితో మట్టి తవ్వకాలను జరుపుతున్న క్రమంలో దృడమైన చెట్లను సైతం పక్కకు తోలగించి తవ్వకాలను జరపడం కంచే చేనుమెసిన చందంగా ఉందన్న సామేతలా ఉంది అదికారుల తీరు ఉందా...? ఈ విషయంపై ప్రభాతవార్త ఆరా తీయగా ఎర్రమట్టి తరలింపు అక్రమమా...? సక్రమమేనా...? అన్న కథనం బుదువారంనాడు వెలువరించిన సంగతి పాఠకులకు విధితమే.మట్టి తరలింపుపై సంబందిత అటవిశాఖ అదికారులకు ప్రభాతవార్త చరవాణి ద్వారా ముందు రోజున సమాచారం అందించినా తలోమాట అన్నచందంగా తెలియపరచడం గమనార్హం.మట్టి తరలింపు ప్రక్రియ దేవస్థానంకు చెందిన భూమి నుండి తరలిస్తున్నాడా...? లేక అటవిశాఖ భూమి నుండి తరలిస్తున్నాడా...? అనేది స్పష్టం కావాల్సి ఉంది.క్షేత్రంకు మట్టి తరలించే గుత్తేదారుడితో స్థానిక అటవిశాఖ ద్వితీయశ్రేణి అదికారి ఏమైన లోగుట్టు ఒప్పందం ఏమైన కుదుర్చుకున్నాడా...? ఎటువంటి ఒప్పందం కుదుర్చుకోకపోతే యద్దేచ్ఛగా ట్రిప్పర్లతో మట్టిని ఏ విధంగా తరలిస్తాడు...? అన్న సందేహాలు క్షేత్రంలో పుకార్లు శికార్లు చేస్తున్నాయి.ఈ విషయంపై మట్టితరలింపును ముందుగానే పసిగట్టిన అటవిశాఖ సిబ్బంది రెండు రోజులపాటు నిలివేసినట్లు విశ్వసనీయ సమాచారం.గుత్తేదారుడి బినామి సంబందింత అదికారిని ప్రస్నన్నం చేసుకుంటేనే...? మరల మట్టి తరలింపు కోనసాగిందా...? అనేది వెలుగు చూడాల్సి ఉంది.కాగా పైసామే సై...సై... లెకుంటే నైయి...నైయి అంటడన్నా మిమర్శలు కూడా అ ఆదికారిపైన శ్రీశైలం మండలంలో వెల్లువేత్తుతున్నాయి.ఇందంత కొందరిని దిగువ స్థాయి సిబ్బందిని దళారులుగా పెట్టుకోని కథంతా నడిపిస్తున్నాడాన్నా ఆరోపణలు గుప్పుమంటున్నాయి.ఏది ఏమైనప్పటికిని దేవస్థానం తరుపున గుత్తేదారుడు ట్రిప ర్లతో తరలిస్తున్న మట్టిని అటవిశాఖ వారు నిలిపివేసినట్లు విశ్వసనీయ సమాచారం.తదుపరి అటవిశాఖ వారు గుత్తేదారుడిపై ఎటువంటి కేసులు బనాయిస్తాడో..?చర్యలు తీసుకుంటుండో...?వెచిచూడాల్సి ఉంది. అటవిశాఖ రేంజి ఆదికారి వివరణ:- శ్రీశైలంలో జరుగుతున్న మట్టి తవ్వకాలపై ఎఫ్.ఆర్.ఓ నరసింహులును ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా ఇటీవల జరిగిన సర్వేలలో దేవస్థానం భూమిగా గుర్తించబడిందని అక్కడ తవ్వకాలు జరుపుతున్నారని,తమ సిబ్బంది కూడా పరిశీలనకు వెళ్లారని వారు తమకు తెలియపరిస్తేకాని విషయం వెల్లడవుతుందని చెప్పారు.అదే విధంగా దేవస్థానం ఈఈ తమను అనుమతి కోరితే ఏదైన ఉంటే తమపై ఆదికారి అయిన డి.ఎఫ్.ఓ ను అడిగి అనుమతి పోందాలని వారికి తెలియపరచినట్లు వివరించారు.

## కనుమరుగవుతున్న డూ..డూ.. బసవన్న

(తరువాయి)

వాస్తవానికి గంగిరెద్దులాట అనేది ఒక జానపద కళారూపం.. ఇది ప్రాచీనమైనది.. కానీ, గంగిరెద్దులోళ్ల జీవితాలు చీకటి మయమయ్యాయి.. అయితే పట్టణీకరణతో గంగిరెద్దుల విన్యాసాల మీద కూడా కత్తి గట్టినట్లే అనిపిస్తోంద.. పట్టణాలతో పాటు పల్లెలో కూడా పెరుగుతున్న పట్టణీకరణతో గంగిరెద్దుల విన్యాసాలు మాయమవుతున్నాయి".. భారతీయ జీవన విధానంలో పశు సంపదలు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది.. ఆవును గోమాతగా భావిస్తే.. ఎద్దు నందీశ్వరుడిగా పూజలు అందుకొంటున్నది.. ఆ పాడి పశువులే ప్రధాన పాత్రధారులయ్యే జాపపద కళారూపం గంగిరెద్దులాట.. మన సంస్కృతిలోనూ భాగమైంది.. పూర్వ కాలం నుంచి మనుగడలో ఉన్న ఈ కళ.. పల్లెవాసులతో పాటు పట్టణ వాసులనూ అలరిస్తున్నది.. తెలుగువారి పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రాధాన్యత ఉంది.. సంప్రదాయం.. సంస్కృతికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి.. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికందే సమయంలో ఈ పండుగ రావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల కళ్లల్లో, ఇళ్లల్లో ఆనందం వెల్లువిరుస్తుంది.. గంగిరెద్దుల విన్యాసాలు సంక్రాంతికే ప్రత్యేకమని చెప్పొచ్చు.. అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు అంటూ చెప్పే యజమాని సూచనలకు అనుగుణంగా తల ఊపే బసవన్నలు కొత్త వస్త్రాల అలంకరణలో ఆకట్టుకుంటాయి.. ఈ సంప్రదాయం ప్రస్తుతం చాలా అరుదుగా దర్శనమిస్తోంది.. వ్యవసాయానికి దన్నుగా ఉండే బసవన్నలు లేకపోవడమే నేడు ఈ పరిస్థితికి కరణమని దైతులు చెబుతున్నారు.. ఇక పండుగ నెల వచ్చిందంటే బసవన్నలు గ్రామాల్లో తిరుగుతూ సందడి చేయడం పరిపాటి..సంక్రాంతికి కొన్ని చోట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంటారు.. గ్రామ నడిబొద్దున ఆటలు ఆడించి ప్రజలను ఆనందింపజేసే వారు..కోడెగిత్తలకు శిక్షణ ఇచ్చి సంక్రాంతి పండుగకు ప్రత్యేక ప్రదర్శనలు చేస్తుంటారు..

**ఆకట్టుకునే అలంకరణ:** గంగిరెద్దుల అలంకరణ ఆకట్టుకునేలా ఉంటుంది.. ఉన్నంతలో అందంగా తీర్చిదిద్దుతారు.. బట్టలను బొంతలుగా కుట్టి వాటికి అద్దాలు పొదుగుతారు..మరింత ఆకర్షణ కోసం చెమ్కీ, దండలు, జతచేసి మూపురం నుంచి తోక వరకు కప్పుతారు..ముఖం దగ్గర రంగుల తోలుకుచ్చు..మూతికి తోలుతో కుట్టిన శిఖమారు కడుతారు.. కాళ్లకు గజ్జెలు, మెడలో గంటలు కట్టి బసవన్నను అలంకరిస్తారు.. వాటిని ఆడించే కళాకారులు కూడా ప్రత్యేకంగా ముస్తాబవుతారు..నెత్తిన రంగుల తలగుడ్డ,మూతిమీద కోరమీసాలు, చెవులకు కమ్మల జోడు, పాతకోటు, చేతికి వెండి మురుగులు,పంచే ధరించి ఆకర్షణీయంగా కనిపిస్తారు.. సన్నాయి, బూర, డోలు చేతిలో చిన్న కంచు గంట పట్టుకుని ప్రదర్శన నిర్వహిస్తారు.. ఆటతో పాటు గాత్రంతోనూ వినోదాన్ని పంచుతారు..

**ఆడిస్తూ..ఆశీర్వాదిస్తూ:** సంక్రాంతి పర్వదినాల్లో ఇంటింటికి తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తారు.. తమ ఇంటికొచ్చిన గంగిరెద్దును సాక్షాత్తు నందీశ్వరుడే స్వయానా తన రూంలో వచ్చాడని భావించి ఇంటి వాళ్లు హారతి పట్టి పూజిస్తారు..డూడూ బసవన్నా..రారా బసవన్నా అనగానే ఎద్దులు ముందుకు వస్తాయి.. అమ్మవారికి దండం పెట్టూ అయ్యగారికి దండం పెట్టూ అనగానే ముందరి కాలు ఎత్తి సలాం చేస్తాయి.. అయ్యగారికి శుభం కలుగుతుందా.. తలపెట్టబోయే కార్యం సఫలమవుతుందా.. అని అనగానే గంగిరెద్దులు తలాడించడాన్ని శుభ సూచికంగా.. నందీశ్వరుడి దీవెనగా భావిస్తారు.. గంగిరెద్దుల వాళ్లు కూడూ ఎద్దు ముందు కాళ్లను ఛాతిమీద పెట్టుకుని ఆడిస్తారు.. ఇంటిల్లిపాదినీ తమదైన శైలిలో పొగుడుతూ ఆశీర్వాచనాలు ఇస్తారు..మరి ఇంత సంప్రదాయం ఉన్న తన తెలుగు రాష్ట్రాల్లో ఈ గంగిరెద్దుల విన్యాసాలు కనుమరుగవుతుండడం బాధాకరం..ఈలాంటి కళాకారులను ఆదరించడం మన ప్రభుత్వ కర్తవ్యంగా భావించి ఆదుకోవాల్సి ఉంది..

## ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి

**దేవనకొండ,జనవరి 11,ప్రభాతవార్త :** రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని పత్తికొండ వ్యవసాయ సంచాలకులు ఎ మోహన్ విజయ్‌కుమార్,వ్యవసాయ అధికారి సురేష్‌బాబులు అన్నారు. బుధవారం మండలంలోని కప్పట్రాళ్ల మరియు మాచాపురం రైతుభరోసా కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రబీలో వేసినటువంటి పంటలను ప్రతిరైతు కూడా తప్పకుండా ఈక్రాప్ చేయించుకోవడంతో పాటు పిఎం కిసాన్,ఈకెవైసి వేయని రైతులు ఎవరైనా ఉంటే ఈ నెల 15లోపుగా ఈకెవైసి చేయించుకోవాలన్నారు. లేనియడల పిఎం కిసాన్ డబ్బులు జమకావని పేర్కొన్నారు. అలాగే రైతులు సాగు చేసిన మిరప పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వినీల,ఏఈఓ జయరాం,ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## సపోర్ట్ ఫర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో ఉచిత గుండె వైద్యశిబిరం

**ఆలూరు,జనవరి 11,ప్రభాతవార్త :** సపోర్ట్ ఫర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ,కిమ్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో బుధవారం ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. ఆలూరు సర్పంచ్ అరుణదేవి,బెంగళూరు కిషోర్‌ల ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గుండె వ్యాధికి సంబంధించిన వైద్యులు వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆలూరు సర్పంచ్ అరుణదేవి, టిడిపి నాయకులు బెంగళూరు కిషోర్‌లు వైద్యశిబిరానికి హాజరైన వారికి భోజన సౌకర్యం కల్పించారు. వైద్య పరీక్షలు సీరియస్‌గా ఉన్న వారిని అనంతపురంలోని కిమ్స్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి పంపుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు,రాంకుమార్,రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మహేష్,ఐటిడిపి నాయకులు రాజు పాల్గొన్నారు.

## తంగరడోన నుంచి శబరికి బయలుదేరిన అయ్యప్ప భక్తులు

**ఆస్పరి,జనవరి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ నల్లారెడ్డి స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం శ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురుస్వామి గోవిందస్వామి ఆద్వర్యంలో 13మంది అయ్యప్ప భక్తులకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా గురుస్వామి గోవిందస్వామి మాట్లాడుతూ అయ్యప్పస్వాములు 41రోజుల మాల ధరించి ఎంతో నిష్టతో ఉండే పూజా కార్యక్రమం పూర్తి చేసుకుని ఇరుముడి కట్టుకుని స్వామియే శరణమయ్యప్ప అంటూ శబరికి బయలుదేరారు. సాయంత్రం అయ్యప్ప స్వాములు మేళతాళాలతో ఊరేగింపుగా బయలుదేరి చింతలా మునిస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, అయ్యప్ప భక్తులు రంగస్వామి,బసవరాజు,వీరేష్, రంగస్వామి,అశోక్,మహాలింగ,బసవ తదితరులు పాల్గొన్నారు.

## జీఓనంబరు1ని రద్దు చేయాలి

**హాలహర్వి,జనవరి 11,ప్రభాతవార్త :** జీఓనంబర్1 ఒకటిని రద్దు చేయాలని సిఐటియు జిల్లా సెక్రటరీ నారాయణస్వామి అన్నారు. బుధవారం హాలహర్వి మండల కేంద్రంలో సిఐటియు ఆద్వర్యంలో జీఓ 1ని రద్దు చేయాలని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన చేసి ప్రభుత్వం విడుదల చేసిన జీఓలకు నిప్పు అంటించారు. ర్యాలీలో ప్రశాంతంగా నిరసనలు నిర్వహించారు.సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తాం

- సర్పంచ్ చలవాది రంగమ్మ

**హొళగుంద,జనవరి 11,ప్రభాతవార్త :** వేసవికాలం దృష్టిలో ఉంచుకుని హొళగుందలో తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ అన్నారు. బుధవారం చేతిపంపు బోర్లకు మరమత్తులు చేపట్టారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సమస్యకై ప్రత్యేక దృష్టి వహించామన్నారు. గ్రామంలోని ఏ వార్డులోనైనా నీటి సమస్య ఉంటే సర్పంచ్ దృష్టికి లేదా పంచాయతీ కార్యదర్శి దృష్టికి లేదా వార్డుమెంబర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామస్తులు కూడా నీటిని వృధా చేయకుండ పొదుపుగా వాడుకోవాలన్నారు. అలాగే తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏవైన సమస్యలుంటే తమకు తెలియజేయాలన్నారు.

## గర్బిణిస్త్రీలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

**చిప్పగిరి,జనవరి 11,ప్రభాతవార్త :** గర్బిణిలు,బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని అంగన్‌వాడి టీచర్లకు ఐసిడిఎస్ పిడి కెఎల్ఎన్ కుమారి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని అంగన్‌వాడి కేంద్రాలు 1,4లలో ఆలూరు సిడిపిఓ లలిత,చిప్పగిరి సూపర్‌వైజర్ ప్రసూన ఆద్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాల పనితీరు,అటెండెన్స్ రికార్డులను మరియు గర్బిణులు,బాలింతలు,పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పిడి కెఎల్ఎన్ కుమారి మాట్లాడుతూ గర్బిణులు,బాలింతలు రక్తహీనతకు గురికాకుండ తప్పనిసరిగా అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని తప్పనిసరిగా భుజించాలని గర్బిణులు,బాలింత మహిళలకు సూచించారు. ప్రభుత్వం అందించే జగనన్న గోరుముద్ద పథకంలో పౌష్టికాహారం పంపిణీలో అలసత్వం ఉండకూడదన్నారు. గర్బవతులు అంగన్‌వాడి కేంద్రంలో భోజనం చేసిన తర్వాత ఐరన్ మరియు కాల్షియం మాత్రలు వేసుకోవాలన్నారు. తద్వారా రక్తశాతాన్ని పెంచుకోవాలన్నారు. అలాగే అంగన్‌వాడి టీచర్లు,ఆయాలు కచ్చితంగా వారి యూనిఫాం వేసుకోవాలన్నారు. అటెండెన్స్ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు హరిత,రామ తులసి,ఆయాలు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో నియోజకవర్గస్థాయి హోరాహోరీగా జరుగుతున్న క్రికెట్‌పోటీలు

**పగిడ్యాల, జనవరి 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైధానంలో జగనన్న సంక్రాంతి సంభరాలలో భాగంగా బుధవారం నందికొట్కూరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమైన జట్లమధ్య హోరాహోరీగా కొనసాగుతున్నాయనీ ఖోఖో జిల్లా అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ శేషన్న, లెనిన్ తెలిపారు. నియోజవర్గస్థాయిలో క్రికెట్ పోటీల్లో 72 టీంలు పాల్గొంటుండగా ఏబీసిడీ గ్రూపులుగా ఏర్పాటు చేయడంతో పగిడ్యాలలో 18టీంలు పాల్గొంటున్నాయనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు వివరాలు ప్రకటించారు. ప్రారంభంలోనే మొదటి మ్యాచ్ బీరవోలు ముచ్చుమర్రి జట్ల ఎధ్య జరిగింది. విన్నర్‌గా బీరవోలు జట్టు గెలిచింది. రెండవ మ్యాచ్‌లో క్రికెట్ లవర్స్ కేయంఆర్ నందికొట్కూరు జట్లమద్య జరుగగా కేయంఆర్ జట్టు విజయంసాధించింది. మూడవ మ్యాచ్‌లో ఏబీఎం పాలెం, స్టార్ నెహ్రూనగర్ జట్లమద్యపోటీ జరగగా స్టార్ నెహ్రూనగర్ జట్టు గెలిచింది. నాల్గవమ్యాచ్‌లో లక్ష్మాపురం ప్రాతకతోట జట్లమధ్య జరిగినపోటీలో ప్రాతకోట జట్టు విజయంసాధించినట్లు ఖోఖో జిల్లా అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి, సర్పచ్ శేషన్న, లెనిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ కృష్ణ, పిఈటీ రాగన్న క్రీడా శ్రీ పీతాంబరరెడ్డి పాల్గొన్నారు.

## భూముల రీసర్వే వేగవంతం

- తహశీల్దార్ లక్ష్మినారాయణ

**చిప్పగిరి,జనవరి 11,ప్రభాతవార్త :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే మండలంలో వేగంగా సాగుతుందని తహశీల్దార్ లక్ష్మినారాయణ తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని ఖాజీపురం,తిమ్మాపురం,కుందనగుర్తి గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తయిందన్నారు. మండలంలో ఇప్పటివరకు దాదాపు 30శాతం రీసర్వే అధికారులు పూర్తి చేశారన్నారు. అలాగే బెల్డోన గ్రామంలో భూముల రీసర్వే వేగవంతంగా జరుగుతున్నాయని రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న,సచివాలయ సర్వేయర్ రామునాయక్‌లు అన్నారు. రీ సర్వేకు రైతుల కూడా బాగా సహకరిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవకులు భీమలింగ,రైతు వీరారెడ్డిలు పాల్గొన్నారు.

## జ్ఞాన సుధా పాఠశాలలో ముగ్గుల పోటీలు

**దేవనకొండ,జనవరి 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో శ్రీ జ్ఞానసుధా పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ ఆద్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినీలు వివిధ ఆకారాలలో ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు.

## వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**హొళగుంద,జనవరి 11,ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ఎర్రిస్వామి,ఉపాధ్యక్షుడు మారెప్పలు డిమాండ్ చేశారు. బుధవారం వడ్డే ఓబన్న 216వ జయంతిని మండలంలోని హొళగుంద,వందవాగిలి,గజ్జహళ్లి,ఎల్లార్తి,ఎండి హళ్లి తదితర గ్రామాల్లో వడ్డెర్ల సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలామలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అలాగే వడ్డెర్ల కులాన్ని ఎస్‌టి జాబితాలో చేర్చాలన్నారు. అలాగే హొళగుందలో ఓబన్న విగ్రహం ఏర్పాటుకుస్థలాన్ని కేటాయించాలని, వడ్డెర్లకు 50సం॥లకే పెన్షన్ మంజూరు చేయాలని పేర్కొన్నారు. వడ్డెర్ల ఫెరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి,శీనప్ప,కృష్ణ,రాంబాబు,నాగేంద్ర,శేషగిరి,ఈరన్న,తిక్కప్ప,వెంకటేష్,ఆదోని వీరేష్,హనుమంతు, దుర్గాప్రసాద్, వాలంటరీ వెంకటేష్,మంజు,వీరేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి..

- టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు

**తుగ్గలి,జనవరి 11,ప్రభాతవార్త :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తికొండ గ్రామంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ఆ గ్రామ టిడిపి నాయకులతో కలిసి నిర వ్రహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను మూడున్నరేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎరుకుల చెరువు సురేంద్ర,పత్తికొండ తిక్క రమేష్,ఐటిడిపి నాయకులు నాగరాజు,సాయికుమార్, రజాక్,కోతికొండ రాజు,అయ్యన్న,ఉల్దెప్ప ,రంగయ్య, పెద్దయ్య,చంద్రన్న,కమ్మ వెంకట్రాముడు,గోవిందప్ప,అర్జునప్ప పలువురు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి కార్యాలయంభవనం లీకేజికాకుండా మరమ్మత్తులకు శ్రీకారం

**పగిడ్యాల, జనవరి 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల మండల విద్యాధికారి కార్యాలయం భవనం పైకప్పులీకేజీ కాకుండా రమ్మత్తులకు బుధవారం శ్రీకారం చుట్టారు. వర్షాకాలంలో పైకప్పు కొన్నిచోట్ల పగుళ్ల ఏర్పడంటంతో లీకేజీరాకుండా ముందుజాగ్రత్తగా మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు.చాలా కాలం క్రితం భవనం నిర్మించడంతో పైకప్పు కొన్నిచోట్టు లీకేజీరాకుండా నీట్‌గా పనులు చేపట్టినట్లు మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి11,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి విజయవాడ వాస్తవ్యులు బండి లక్ష్మన్‌రావు కుటుంబ సభ్యులు రూ.1,11,116/-లు,అదే విదంగా హైదరాబాద్ వాస్తవ్యులు ఫనిష్వర్ కొండగడప అనుదాత రూ.1,00,116/-లు ఇరువురు దాతలు విడివిడిగా విరాళము దేవస్థానం పర్యవేక్షకులు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## ఎంఎల్ఏ సారూ..గృహాలు నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోండి

**మంత్రాలయం,జనవరి 11,ప్రభాతవార్త:** ఎంఎల్ఏ సారూ..జగనన్న కాలనీలో నిర్మిస్తున్న పేదల గృహాలను నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలనిజనసేన పార్టీ మండల నాయకులు యేసేపు బుధవారం డిమాండ్ చేశారు.మండల పరిధిలోని రచు ్చమర్రి గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ గృహాలనిర్మాణాలను జనసేన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా వారు నిరసన చేపట్టారు.వారు మాట్లాడుతూ రచ్చుమర్రి గ్రామంలో సుమారు 163 మంది లబ్దిదారులకు ఇళ్ళపట్టాలు ప్రభుత్వం ఇచ్చినట్లు చెప్పారు.అయితే ప్రస్తుతం థర్డ్‌పార్టీ ఆధ్వర్యంలో 30 ఇళ్ళను నిర్మించడానికి పునాదులు తీసినట్లు వెల్లడించారు.పునాదులకు వాడే మెటీరియల్ ఇటుకలు,సిమెంట్ ఏమాత్రం నాణ్యత లేవని అన్నారు.జగనన్న కాలనీలు నిర్మిస్తున ్నందుకు స్థానిక నాయకులకు మేలు జరుగుతుంది తప్ప లబ్దిదారులకు మాత్ర ం న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. తీసిన పునాదులకు కనీసం క్యూరింగ్ కూడా చేయడం లేదన్నారు.ప్రస్తుతం ఇళ్ళు నిర్మిస్తున్న భూమి చవుడు నేల కావడంతో నాణ్యత లేకపోతే మొదటికే మోసం వస్తుందని వెల్లడించారు.దళితులకు ఇచ్చిన స్థలాలు వంకకు దగ్గరగా ఉండడంతో భారీ వర్షాలకు నీరు ఇళ్ళలోకి వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు.నాసిరకంగా ఇళ్ళు నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని పేదలకు నాణ్యతతో గృహాలు నిరించి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్,ప్రకాష్,ప్రేమ్ కుమార్,వసంత్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 'మోడల్‌స్కూల్లో వైభవంగా సంక్రాంతి సంబరాలు ..'

**కొలిమిగుండ్ల, జనవరి 11, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్ల మోడల్‌స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో అచ్చ తెలుగు తనం ఉట్టి పడేలా సంక్రాంతి సంబరాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పి.చంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంతి, స్వాతి, వరలక్ష్మీ, చంద్రకళ, స్వప్న తదితరులు విద్యార్థులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. సాంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయిణీ, ఉపాధ్యాయులు బోగి మంటలను వేసి, ఆటపాటలతో సంక్రాంతి గీతాలను ఆలపించారు. అనంతరం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు సంక్రాంతి యొక్క గొప్పతనాన్ని, సంస్కృతి, సాంప్రదాయల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన రంగవల్లులను పరిశీలించి, విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు గురప్ప, వైస్ ప్రిన్సిపల్ రాముడు,

## ఎరువుల,పురుగుల మందుల దుకాణాలను అకస్మికంంగా తనిఖీ

**జూపాడుబంగా ,జనవరి 11,ప్రభాతవార్త:** జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయశాఖ కమీషనర్ గుటూరు వారి ఆదేశాల మేరకు ఆత్మకూరు సహాయ సంచాలకులు ఆంజనేయ మరియు మండల వ్యవసాయశాఖ అధికారి కృష్ణారెడ్డి మండలంలోని మండ్లెం మరియు జూపాడుబంగ్లా గ్రామాలలో ఎరువులు,పురుగు మందుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. సంధర్భంగా రిజిష్టర్ల రికార్డులు సక్రమంగా నిర్వహణ లేదని, ఎరువులు మరియు పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేయాలని ఆదేశించారు. సంధర్భంగా ఎరువులు, పురుగు మందుల డీలర్లు అందరు ప్రభుత్వ నిభంధనల మేరకు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిభంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని వారు తెలిపారు.

## నవరత్నాలు అమలుతో ప్రజల్లో చిరునవ్వులు..

- వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

**చిప్పగిరి,జనవరి 11,ప్రభాతవార్త :** నవరత్నాలు అమలు చేయాలనే సంకల్పంతో కుల,మత,పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ అన్నారు. బుధవారం గుమ్మనూరు గ్రామంలో వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ చిన్న కుమారుడు బాలాజీ జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు,కార్యకర్తల మద్య ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందించుటలో సచివాలయ అధికారులు,గ్రామ వాలంటరీల భాద్యత ఎంతో ఉందన్నారు. కావున ముఖ్యమంత్రి కూడా గ్రామ వాలంటరీలకు,సచివాలయ సిబ్బందికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయాల ఏర్పాటుతో సిఎం జగన్ పూరి ్త చేశారన్నారు. సచివాలయాలతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరయ్యాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రంగస్వామి,అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న,వైసిపి నాయకులు శ్రీధర్,నారి, అజయ్,రమేష్, నాగరాజు,బాలకృష్ణ,సతీష్,శేఖన ్న,సంగమేశ్వర,అధికారులు తదితరులున్నారు.

## ఐసిడిఎస్ ప్రైవేటీకరణను వ్యతిరేకించండి

**దేవనకొండ,జనవరి 11,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో మహిళా,శిశు సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్‌ను ప్రైవేటీకరించాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజానీకం వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయి,అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పత్తికొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐసిడిఎస్ ప్రైవేటీకరణ పైన,అంగన్‌వాడి వర్కర్స్ కనీస వేతనాలు,లబ్దిదారులకు నాణ్యమైన సేవలు,ఆహార సరఫరా తదితర విషయాలపై స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆద్వర్యంలో అంగన్‌వాడి వర్కర్స్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మాబున్ని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండి విస్తృతమైన సేవలు అందిస్తున్న ఐసిడిఎస్‌ను మరింత బలోపేతం చేసి మరిన్ని సేవలు ఐసిడిఎస్ కిందకు తీసుకురావాలన్నారు. ఇప్పటికే ఉన్న అంగన్‌వాడి కేంద్రాలతో పాటు జనాభా ప్రాతిపదికన మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్లుగా మార్చి నాణ్యమైన వస్తువులు,ఆహార పదార్థాలు సరఫరా చేయాలని కోరారు. అంగన్‌వాడి వర్కర్ ్స కు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలన్నారు. అలాగే వర్కర్స్‌పై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. సుప్రీం కోర్టు సూచన మేరకు అంగన్‌వాడి వర్కర్స్ గ్రాటివిటీ,పిఎఫ్, పించన్‌ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాషా, అంగన్‌వాడి వర్కర్స్ నాయకులు లక్ష్మిదేవి,వెంకటలక్ష్మి,సరోజా, మంగమ్మ,భార్గవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**మద్దికెర,జనవరి 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని కొండమ్మబావిలో అనుమానస్పదంగా పాపక్క కుమారుడు రామాంజి అనే వ్యక్తి మృతి చెందాడు. మృతదేహాన్ని అటుగా వెళ్తున్న పాదాచారులు గుర్తించి స్థానికంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడం జరిగింది. చనిపోయి ఎన్నిరోజులైందో..ఎందుకు చినిపోవాల్సి వచ్చిందో..ఎవరైనా చంపారా..అనే వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్ఎస్‌వి ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు

**హొళగుంద,జనవరి 11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక శ్రీ సిద్దేశ్వర దేవాలయ ప్రాంగణంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎస్ఎస్‌వి ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో అనేక మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా నర్మదకు రూ.5వేలు ఎస్ఎస్‌వి షబ్బీర్,రెండో బహుమతిగా విజయభారతికి రూ.3వేలు హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తనయుడు పంపాపతి,మూడో బహుమతిని విజయలక్ష్మికి రూ.2వేలు ఎంపిటిసి శివన్నలు అందచేశారు. ఈ సందర్బంగా ఎస్‌కె గిరి,సర్పంచ్ తనయుడు పంపాపతిలు మాట్లాడుతూ గ్రామాల్లో ఆటల పోటీలకు ప్రతిఒక్కరు ప్రోత్సహించాలన్నారు. గ్రామాల నుండే అనేకమంది అంతర్జాతీయ క్రీడాకారులుగా ఉన్నారన్నారు. సంక్రాంతి పండుగ అంటే మహిళలకు ముగ్గుల పోటీలు,వంట రుచులు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ దీప, ఎంపిడిఓ దాసనాయక్,అవ్వ బ్యాంక్ డైరెక్టర్ ఆర్ఎంజి రెడ్డి,ఉపాధ్యాయులు సురేంద్ర గౌడ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోహర్,మరిమళ్ల,రమేష్,లెక్చరర్ మల్లికార్జున,మహిళలు పాల్గొన్నారు.

## 'ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టాలి'

**తుమ్మలపెంట(కొలిమిగుండ్ల), జనవరి 11, ప్రభాతవార్త**

కర్నూల్ అర్బన్ డెవెలప్‌మెంట్ అథారటీ(కుడా) ఆధ్వర్యంలో ఇల్లు మంజూరైన ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన ప్రసారంభించి, పూర్తి చేసుకోవాలని మండల తహశీల్దార్ ధోనీఆల్‌ఫ్రేడ్, ఎంపిడిఓ సుబ్బరాజు పెర్కొన్నారు. బుధవారం మండలంలోని తుమ్మలపెంట గ్రామ సచివాలయంలో కుడా ఇంటి నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తుమ్మలపెంట గ్రామానికి మొదటి విడత కింద మొత్తం 80ఇళ్లు మంజూరు కాగా, బేస్ లేవెల్‌కు 45చేరుకున్నాయని, కంప్లేషన్-2, రూఫ్‌లెవెల్-7, ఆర్‌సి-1, అసలు ప్రారంభం కానివి 25వున్నట్లు అధికారులు గుర్తించారు. ఇల్లు మంజూరైన ప్రతి లబ్దిదారుడు తప్పక ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులు సమావేశంలో పెర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు, కింది స్థాయి సిబ్బంది నిర్మాణం ప్రారంభం కావడానికి చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఏఇ సుబ్రమణ్యం, మద్దిలేటి, గంగన్న, రఘురాముడు, అశోక్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన జీవో ప్రకారం సివిల్ సప్లై హమాలీల వేతనాలు ఇవ్వాలి

నందికొట్కూరు,జనరి 11,ప్రభాతార్త: సివిల్‌సప్లై హామాలీ కార్మికులకు పెంచిన జీఓ ప్రకారం వేతనాలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, కార్యదర్శి గోపాలక్రిష్ణ ఆధ్వర్యంలో గోడౌన్ వద్దకార్మికులు ధర్నా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌లో సివిల్ సప్లై హామాలీలు లోడింగ్ అన్లోడింగ్ చేస్తు జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వంతో కుదుర్చుకున్న అగ్రిమెంట్ కాలం ముగిసి ఏడాది అయిందన్నారు. దీంతో అప్పట్లో కార్మికులు ఆంధోళన చేయగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి 2021 అక్టోబర్‌లో 22 నుండి25 వరకు పెంచుతామని హామీ ఇచ్చిందని ఇంత వరకు దానిని అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆంధోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.పక్కీర్‌సాహెబ్, కార్మీక సంఘం నాయకులు కృష్ణ, వెంకటేశ్వర్లు, నాగరాజు, సీతారాం, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రిలో విద్యుత్ స్తంభాల మరమత్తు చేపట్టిన విద్యుత్ శాఖ

**పగిడ్యాల, జనవరి 11,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామ రైతుల పొలాల్లో కూలడానికి సిద్దంగా ఉన్న విద్యుత్ స్తంభాలను యదాథదంగా ఏర్పాటు చేసేందుకు బుధవారం విద్యుత్ శాఖ సిబ్బంది చర్యలకు శ్రీకారం చుట్టారు. విద్యుత్ స్తంభాలు కూలేందుకు సిద్దంగా ఉన్నాయనీ అధికారుల దృష్టికితీసుకెళ్లడంతో స్పందించిన అధికారుల అదేశాలమేరకు విద్యుత్ సిబ్బంది లైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, ఎఎల్ఎం వెంకటేశ్వర్లు, జెఎల్ఎం బిచ్చాలు, శ్రీకాంత్, శ్రీను చర్యలు చేపట్టారు. విద్యుత్ స్తంభాలను యధాతథంగా ఏర్పాట్లు చేపట్టారు. విసవిలో ఈదురు గాలులకు కూలకుండా ముందుజాగ్రత్త చర్యలో భాగంగా విద్యుత్ శాఖ సిబ్బంది చర్యలు పేప్టటడం పట్ల రైతులు అభినందనలు తెలిపారు.

## కల్లు,మద్యం దుకాణాలను తనిఖీచేసిన ఎక్సైజ్ సూపరిటెండెంట్



**బేతంచెర్ల,జనవరి11,ప్రభాతవార్త:** పట్టణంలోని కల్లు దుకాణాన్ని,బుగ్గానిపల్లెలోని కల్లు దుకాణాన్ని,మద్యం షాపును నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిటెండెంట్ ఎం.రవికుమార్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు.కల్లు దుకాణంలోని శాంపిల్స్‌ను అక్కడిక్కడే పరిశీలించి ఎలాంటి కల్తీలేదని నిర్ధారించారు.అలాగే పట్టణంలోని ఆర్‌ఎస్ రంగాపురం రోడ్డులో ఉన్న మద్యం దుకాణాన్ని తనిఖీచేసి మద్యం నిల్వలను పరిశీలించారు.అనంతరం అమ్మకాలు,బ్రాండ్‌లు అడిగి తెలుసుకున్నారు.డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు.అనంతరం అమ్మకాలు,బ్రాండ్‌ల వినియోగం పై సిబ్బందికి అవగాహన కల్పించారు.మద్యం వినియోగదారులకు అడిగిన బ్రాండ్లను ఇవ్వాలని సూచించారు.వినియోగదారులకు కూడా మద్యం బ్రాండ్ల పై అవగాహన కలి ్పంచారు.ఆయనతోపాటు ఎక్సైజ్ ఎస్ఐ అస్లాంబేగ్,హెడ్‌కానిస్టేబుల్ శివనాగిరెడ్డి,సిబ్బంది కల్పన ఉన్నారు.

## ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

:- మూసానపల్లి సర్పంచ్ పార్వతి,సోమునాయుడు




**ఆలూరు రూరల్,జనవరి 11,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మూసానపల్లి సర్పంచ్ పార్వతి,సోమునాయుడులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మూసానపల్లి గ్రామంలో గడప గడప కార్యక్రమంలో భాగంగా గ్రామానికి మంజూరు చేసిన రూ.10లక్షలతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,వైకాపా సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డిల సహకారంతో గ్రామంలో సిసిరోడ్డు పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం మంత్రి జయరాం గడప గడప కార్యక్రమంలో రూ.10లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో గ్రామంలో డ్రైనేజీలు,సిసిరోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. గ్రామస్తులు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వాలంటరీ వ్యవస్థతో రాష్ట్రంలో సుపరిపాలన



**పాములపాడుటౌన్,జనవరి11,ప్రభాతవార్త :** వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ,వార్డు వాలంటరీ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్‌అన్నారు.బుధవారం పాములపాడులో కొత్తపల్లి,పాములపాడు మండలాల పరిధిలోని వాలంటరీలతో ఎంఎల్‌ఏ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న ఉద్ధేశ్యంతో రాష్ట్రముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ,వాలంటరీ వ్యవస్థ తీసుకవచ్చినట్లు తెలిపారు.రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నా పేదల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న రీతీలో సంక్షేమ పథకాలు అమలు చేసి వాలంటరీల ద్వారా అర్హులైన లబ్ధిదాలరుకు అందిస్తున్నట్లు తెలిపారు.వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు రాష్ట్రప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయినట్లు తెలిపారు.2024లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాలు కైవసం చేసుకొని ప్రతిపక్షపార్టీలకు వైయస్ఆర్‌పార్టీ బుద్ధిచెబుతుందని తెలిపారు.కార్యక్రమంలో జెడ్పిటిసి జ్యోతి రమలింగేశ్వరరెడ్డి,వడ్డెరసంఘం కార్పోరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య,మండల వైకాపా నాయకులు చైదయ్య,కో-ఆప్టెడ్ మెంబర్ ముర్తుజావలి,రమణారెడ్డి, షేక్‌షావలి,జూపాడు బంగ్లా నాయకులు జంగాల పెద్దన్న, జంగాల పెద్దన్న, సర్పంచులు సావిత్రమ్మ,మాణిక్యమ్మ,వరప్రసాద్,మౌలాలి పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవ్ ....



**కర్నూలు క్రైమ్,జనవరి,11,ప్రభాతవార్త ః-** కర్నూలు పట్టణ పరిధిలోని రోడ్డు ప్రమాదాలను నివారిండానికి కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మైనర్ డ్రివింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘినల పై సోమవారం స్పెషల్ డ్రివ్ నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రివ్ భాగంగా కర్నూలు నగరంలోని ఓల్డ్ ఈద్గా సెంటర్లో మోటారు వాహనాల పై ట్రీపుల్ రైడింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 19 మంది మైనర్ల పై ట్రాఫిక్ నింబంధనల ఉల్లంఘనల కేసులు నమోదు చేసి రూ.29165 జరిమానా విధించడం జరిగింది.మైనర్ డ్రైవింగ్ చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ పోలీస్ సేషన్ దగ్గర ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదు సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు రాంగ్ రూట్ వెళ్లకూడదని హెల్మెట్ ధరించవలెనని రోడ్డు ప్రమాదముల వలన నష్టముల గురించి కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ వివరించారు.ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించడం జరిగింది.అంతే కాకుండా మైనర్లచే ఇంకెప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించమని ప్రతిజ్ఞ చేయించినట్లు ట్రాఫిక్ డిఎస్పీ తెలిపారు.

## కలెక్టర్ ఆదేశాలే నిర్లక్ష్యం చేస్తారా..

:-అధికారులపై అడిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆగ్రహం..

:-సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయకపోతే చర్యలు..

:-వలసలు వెళ్లే పిల్లలను ఆపండి..హాస్టల్‌లో చేర్పండి..

**కోసిగి, జనవరి 11, ప్రభాతవార్త :** అక్షరాస్యతలో జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కోసిగిలో వలసలు ఎక్కువగా ఉన్నాయని, ముఖ్యంగా తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లే పిల్లల కోసం కోసిగి మండలానికి నాలుగు సీజనల్ హాస్టల్స్ మంజూరు కాగా వాటిని ప్రారంభించడంలో మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎపీ ఎస్ఎస్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ అధికారులపై మండిపడ్డారు..గత పది రోజుల క్రితం కోసిగి మండలానికి సీజనల్ హాస్టల్స్ మంజూరు కాగా వాటిని ప్రారంభించడంలో ఎంపీడీవో, వెలుగు ఏపియం, ఎంఈవో, సీఆర్‌పిలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విషయం తెలుసుకున్న అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ గురువారం కోసిగిని సందర్శించారు.. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో ఏర్పాటు చేసని సమావేశంలో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు..జిల్లాలో 72 సీజనల్ హాస్టల్స్ మంజూరైయే జిల్లా వ్యాప్తంగా 68 మాత్రమే ప్రారంభం అయ్యాయని, కోసిగిలో మాత్రం నాలుగు హాస్టల్స్ ప్రారంభిచక పోవడం విచారకరమన్నారు.. పొదుపు గ్రూపు సంఘాలు, విద్యాశాఖ, మండల అధికారుల ఆధ్వర్యంలో నడవాల్సిన హాస్టల్స్ ఇంతవరకు ప్రారంభించకపోవడమేమిటని ప్రశ్నించారు..జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల పట్ల ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.. ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో, సీఆర్‌పిలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపులు, ఎపియంలు బాధ్యతగా తీసుకుని



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిసీ వేణుగోపాల్..

పనిచేయాలని ఆదేశించారు..వలసలు వెళ్లే పిల్లలను నివారించి వారికి అన్ని సదుపాయాలను కల్పించి ఉచిత భోజనంతో పాటు చదువు నేర్పించాల్సిన బాధ్యతను తీసుకోవాలని సూచించారు.. ఈ శుక్రవారం సాయంత్రం నాటికి సీజనల్ హాస్టల్స్‌ను ప్రారంభించాలని లేనిచో శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.. పనిచేయాలని అంకితభావం కలిగి ఉండాలని, ఒకవేళ పొదుపు గ్రూపు సభ్యులు హాస్టల్ నిర్వహణకు ముందుకు రాకపోతే రాతపూర్వకంగా రాసిస్తే వేరేవారికి బాధ్యతనలు అప్పగించడం జరుగుతుందని ఇది కలెక్టర్ గారి ఆదేశాలు అన్నారు.. ఇప్పటికైనా అధికారుల్లో చలనం రావాలని మార్పు వచ్చి బాధ్యతయుతంగా విదులు నిర్వర్తించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్ ప్రణాళిక అధికారి మారుతి, కోసిగి మండల విద్యాధికారి నారాయణ, వెలుగు సిబ్బంది, పొదుపు గ్రూప్ సభ్యులు, హెఛ్ఎంలు రాముడు, ఈశ్వరప్ప, చంద్రలీల, ఎంఐఎస్ వీరారెడ్డి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు..

## సేఫ్ సిటీనే ప్రదాన లక్ష్యం



**కర్నూలు క్రైమ్,జనవరి,ప్రభాతవార్త ః** కర్నూలు నగరాన్ని సేఫ్ సిటీగా మార్చేందుకు కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ రాత్రి గస్తీకి 22 వాహనాలను 2022 డిసెంబర్ 31న ఏర్పాటు చేశారు.ఎస్పి ఆదేశాల మేరకు కర్నూలు పట్టణంలో రాత్రి గస్తీని మరింతం కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను పోలీసు వాహనాలను ఏర్పాటు చేశామని కర్నూలు పట్టణ డిఎస్పీ కెవి మహేష్ తెలిపారు.కర్నూలు పట్టణ ప్రజలకు ఎక్కడ సమస్యలున్నా కాలనీలు వీధులలో పరిసర ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ చేయాలని కోరినట్లయితే కర్నూలు పోలీసు వైబ్ సైట్‌లో హెచ్‌టిటిపి://కర్నూలుపోలీసు.ఇన్/సేఫ్ సిటీ లింకును క్లిక్ చేయాలన్నారు.ఈ లింకును క్లిక్ చేసిన తర్వాత పేరు మొబైల్ నంబర్ సమస్య ఏ ఏరియాలో పోలీసు పెట్రోలింగ్ గస్తీ ఏ పోలీసు స్టేషన్ పరిధి ఏ సమయంలో పోలీసు పెట్రోలింగ్ కావాలని అనే విషయాలను నమోదు చేసి సబ్ మిట్ చేసి వివరాలు తెలియజేయాలన్నారు.కర్నూలు సేఫ్‌సిటీ పోలీసులు ప్రతి రోజు రాత్రి 7 నుండి ఉదయం 5 వరకు రాత్రి గస్తీ నిర్వహిస్తారన్నారు.ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ అసాంఘిక కార్యకలపాల అడ్డుకట్ట పై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.ఇప్పటి వరక హెచ్‌టిటిపి://కర్నూలుపోలీసు. ఇన్/సేఫ్ సిటీ లింకును క్లిక్ చేసి కర్నూలు పోలీసు వెబ్‌సైట్ ద్వారా 53 మంది ఫిర్యాదులు నమో దు చేసి లబ్ధి పొందుతున్నారు.ఇందులో మాలిక్ ఖాన్ కర్నూలు(గమ్మజ్ ఉస్మానియా కాలేజ్ రోడ్డు )కర్నూలు సేఫ్ సిటీ లక్షంగా ఏర్పాటు చేసిన కర్నూలు పోలీసు వైబ్‌సైట్ లో ఉస్మానియా కాలేజ్ రోడ్లో డ్రంక్ డ్రైవ్ ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని గస్తీకి రిక్వెస్ట్ పెట్టడం జరిగింది.మా సమస్య విని స్పందించి పోలీసులు రాత్రి గస్తీ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినందుకు పోలీసులకు కృతజ్ఞతలన్నారు.ఈశ్వర్ కర్నూలు (గుత్తి పెట్రోల్ బంక్ దగ్గర విజయనగర్ కాలనీ)కర్నూలు సేఫ్ సిటీ లక్ష్యంగా ఏర్పాటు చేసిన కర్నూలు పోలీసు వైబ్‌లో మా ఏరియాలో దొంగతనాలు చిన్న చిన్న అల్లర్లు జరిగేవి అని రాత్రి గస్తీకి రిక్వెస్ట్ పెట్టడం జరిగింది.ఆ రోజు పోలీసు పెట్రోలింగ్ చేశారు.ఇక పై రోజు పోలీసు గస్తీ ఉండేలా చూడాలని పోలీసు గస్తీకి పాయింట్ బుక్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.శైలజ (మునగలపాడు)కర్నూలు సేఫ్ సిటీ లక్ష్యంగా ఏర్పాటు చేసిన కర్నూలు పోలీసు వైబ్‌లో మునగలపాడు సమ్మర్ స్టోరేజ్ దగ్గర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని రాత్రి గస్తీకి రిక్వెస్ట్ పెట్టడం జరిగింది.గస్తీ వారు స్పందించి రాత్రి గస్తీ నిర్వహించారు.రాత్రి గస్తీతో పాటు పోలీసులు పగటి గస్తీ కూడా చేస్తే బాగుంటుందన్నారు. జిల్లాలో ప్రతి పౌరుడు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వైభోగంగా అట్టేకల్లులో బంగారమ్మ దేవర



**ఆస్పరి,జనవరి 11,ప్రభాతవార్త :** మండల పరిధి లోని అట్టేకల్లు గ్రామంలో గ్రామదేవత బంగారమ్మ అవ్వ ఊరుదేవర మహోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవర సందర్భంగా అర్థరాత్రి నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించి బలిదానం చేశారు. తెల్లవారుజామున ఆలయ పూజారులు అమ్మవార్లకు జలాభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన,మంగళారతి,పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం రెడ్డి కుంభోత్సవాన్ని మహ దేవప్ప ఇంటి నుండి కుంభాలను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చారు. ఊరుదేవరను పురస్కరించుకుని గ్రామంలోనే దేవాలయాలను,దేవతామూర్తుల విగ్రహాలను పూలతో సుందరవందరంగా తీర్చిదిద్దినట్లు సర్పంచ్ లతశ్రీ,మాజీ ఎంపిటిసి శివకుమార్‌లు తెలిపారు. ఉదయం 11గంటల నుండి గ్రామంలో ప్రతి కుటుంబం నుండి బంగారమ్మ అవ్వకు కుంభాలతో ఊరేగి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామదేవరను పురస్కరించుకుని ఆలూరు తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రాజశేఖర్ ఆద్వర్యంలో ఆమెకు ఘనస్వాగతం పలికారు. మద్యాహ్నం నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామదేవతల దేవర మహోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు కోట్ల వంశీ,ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు,మాజీ డైరెక్టర్లు కృష్ణయాదవ్, మల్లికార్జున,టిడిపి నాయకులు మహేష్,వీరేష్, సతీష్,గ్రామపెద్దలు,భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై ప్రమాదకరంగా పెద్దగోతి

- ప్రమాదకరంగా ప్రయాణం..అంతులేని నిర్లక్ష్యం..
- ప్రాణాలపై కొచ్చినా పట్టించుకోని అంర్‌అండ్‌బి అధికారులు..



**తుగ్గలి,జనవరి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామానికి అతి సమీపాన ఉన్న లింగాల వంక బ్రిడ్జికి మధ్యలో గుత్తి-ఆదోనికి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జిపై మధ్యలో పెద్ద గోతి ఏర్పడింది. దీంతో ఆ గోతి ప్రమాదానికి నిలయంగా మారిందని వాహనదారులు,ప్రయాణికులు వాపోతున్నారు. ప్రధాన రహదారిపై పెద్దగోతి ఏర్పడగా గోతి ఉన్నట్లు ఎలాంటి సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. రాత్రి సమయంలో నడిరోడ్డుపై ఏర్పడిన పెద్ద గోతి ఎదురుగా వచ్చే వాహనాల లైటింగ్‌కు కనిపించక ఆకస్మికంగా ఎదురైన ఈ గోతిలో వాహనాలు పడి చాలామంది గాయాలపాలైనట్లు వాహనదారులు తెలిపారు. గుత్తి-ఆదోని వెళ్లే ప్రధాన రహదారిపై వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఈ రోడ్డులో కొంత దూరం చదునుగా ఉండి ఆకస్మికంగా పెద్దగోతి ఎదురవడంతో పలువురు ప్రమాదాల బారిన పడి ఆసుపత్రి పాలయ్యారని,మరికొందరు ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుందని పలువురు బైక్‌పై వెళ్తున్న వారు వాపోయారు. ఈ మార్గం గూండా ప్రయాణం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ ఆర్‌అండ్‌బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా భాదాకరమని వాహనదారులు అంటున్నారు. ఈ మార్గం గూండా ప్రయాణించే వాహనాలు గోతిలో పడి ప్రాణాలు పోతే కానీ అధికారులు స్పందించరా..?అంటూ అధికారులపై ప్రయాణికులు.. వాహనదారులు..నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కళ్లు తెరిచి నడిరోడ్డుపై ఏర్పడిని పెద్దగోతిని మరమత్తులు చేసి ప్రమాదాల బారి నుండి ప్రయాణికులను కాపాడాలని పలువురు వాహనదారులు,ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## అగ్ర కథానాయకుల సినమాలు వచ్చేశాయ్..!

- థియోటర్ల దగ్గర ప్రేక్షకుల సందడే.. సందడే...
- బ్లాక్ టిక్కెట్ల ధరలతో యాజమాన్యం బాదుడే.. బాదుడు...
- ప్రేక్షక పాత్రలో రెవెన్యూ,పోలీసు యాంత్రాంగాలు



**కోడుమూరు,జనవరి 11, ప్రభాతవార్త ః** అగ్ర కథానాయకులు ప్రదర్శించిన సినిమాలు విడుదలైతే కోడుమూరులోని సినిమా థేయోటర్ల యాజమాన్యాలకు పండగే.. పండగే. ఈ సారి సంక్రాంతి పండుగకు ఇద్దరి అగ్ర కథానాయకులు బాలక్రిష్ణ,చిరంజీవిలు ప్రదర్శించిన సినిమాలు కోడుమూరులో రిలీజ్ అవుతున్నాయి. దీనిని అదునుగా తీసుకున్న యాజమాన్యాలు డైరెక్టుగా థియోటర్ల దగ్గర బుకింగ్‌లలోనే బ్లాక్ రేట్లకు టిక్కెట్లును విక్రయించేందుకు సర్వం సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఈ రెండింటిలో ముందుగా వీరసింహారెడ్డి సినిమా విడుదలవుతుండగా, ఆ తరువాత మరోసటి రోజున మరో సినిమా థియోటర్‌లో ప్రముఖ అగ్ర కథానాయకుడు చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమా విడుదల కాబోతుంది. ఈ రెండు సినిమాలు ఒక రోజు గ్యాపుతో రిలీజు అవుతున్న విషయం తెలిసిందే. ఇద్దరు హీరోలకు ప్రేక్షకుల నుంచి మంచి క్రేజీ ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమాలకు వూహాలకు మించి ప్రేక్షకాధరణలు లభించే పరిస్థితులు ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో థియోటర్ల యాజమాన్యాలు వినోదం పేరుతో ప్రేక్షకులను దోపిడి చేసేందుకు సర్వం సిద్ధం అయినట్లు తెలిసింది. ఇంకా ఎందుకు ఆలస్యం అన్నట్లుగా... యాజమాన్యాలు సినిమాలు రిలీజ్ కాక ముందే టిక్కెట్లును విక్రయించారని సమాచారం. ఆ సినిమాలకు రూ.250లు నుంచి రూ.300లల్లాగా టిక్కెట్లను విక్రయించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ రెండు సినిమా థియోటర్ల యాజమాన్యాలు సినిమా రిలీజ్ రోజున అనుమతులు లేకుండా ఒకే సినిమాను ఒకే సమయాలలో రెండు థియోటర్లలో ప్రదర్శించేందుకు ప్రయాత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇలా సినిమా టిక్కెట్ల ధరలను పెంచి ప్రేక్షకులను బాదుడే.. బాదుడికి గురి చేస్తున్నారు. ఈ దోపిడి అంతా పబ్లిక్‌గా చేస్తున్న థియోటర్ల యాజామాన్యాలపై ఇంత వరకు చర్యలు తీసుకున్న ధాఖలాలు లేవనే చెప్పాలి. వీటిని అరికట్టాల్సిన రెవెన్యూ అధికారులు,పోలీసు యంత్రాంగాలు సైతం ఎందుకు మౌనం వహిస్తున్నారనేది కొసమెరుపు. ఏది ఎమైన పండుగలు వచ్చాయంటే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఆనందోత్సావాలు,సంతోషాలతో జరుపుకోవడం అందరికీ తెలిసిందే. అయితే ఈ సంతోషాలు ఇక్కడ ప్రదర్శించ బడుతున్న సినిమాలకు థియోటర్ల యాజమాన్యాలకే అసలైన పండగ అని చెప్పాలి.

## వడ్డే ఓబన్న త్యాగాలు భావితరాలకు స్ఫూర్తి- బైరెడ్డి

**జూపాడుబంగ్లా, జనవరి 11 ప్రభాతవార్త :** బ్రిటీష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని తరిగోపుల గ్రామంలో ఆయన విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ తెల్లదొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధీశాలి ఓబన్న అని అన్నారు. రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి కుడి భుజంగా ఆయన ఉద్యమంలో పాల్గొన్నారు. స్వతంత్ర వీరుడి జన్మదిన వేడుకల్లో పాల్గొని,నివాళులర్పించడం తన అద ృష్టంగా భావిస్తున్నాని, అతని త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసీ నాగేశ్వరరావు, రమణయాదవ్,షర్ఫుద్దీన్, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాగ్దేవీ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**ఆదోనిటౌన్, జనవరి11, ప్రభాతవార్త ;** పట్టణంలోని వాగ్దేవి ఇంగ్లీష్ పాఠశాలలో బుధవారం సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆయా కాలనీల్లోని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఆ పాఠశాల హెచ్ఎం సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో దాదాపు వంద మంది దాకా ముగ్గుల పోటీల్లో పోటీ పడ్డారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఉపాధ్యాయురాలు రేణుకా చేతుల మీదుగా అందజేశారు.

## వెల్దుర్తి,నార్లాపురంలో క్రికెట్ పోటీలు

**వెల్దుర్తి,జనవరి11,ప్రభాతవార్త :** వెల్దుర్తి,నార్లాపురం గ్రామాల్లో ఈనెల12న గురువారం క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణంలోని బాలుర హైస్కూల్‌లో బోయ హర్షవర్ధన్‌నాయుడు జ్ఞాపకార్థం సూపర్8 క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు బోయ వెంకటేష్ తెలిపారు.పోటీల్లో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.మొదటిబహుమతి రూ.10వేలు,రెండోబహుమతి రూ.5వేలు ఉంటుందన్నారు.మరింత సమాచారంకై 9533335750,6281883004 అను ఫోన్‌నెంబర్లు సంప్రదించాలన్నారు.అదేవిధంగా నార్లాపురం గ్రామంలో పెనికలపాటి రేణుక జ్ఞాపకార్థం కుమారుడు అనిల్‌చౌదరి క్రికెట్ టోర్నమెంట్‌ను జరుపుతున్నాడు.మొదటిబహుమతి రూ.10వేలు,రెండోబహుమతి రూ.5వేలు విజేతలకు ఇవ్వనున్నామన్నారు.వివరాలకు 90001119618688997894 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేద్దాం

**పత్తికొండ,జనవరి11,ప్రభాతవార్త:** గ్రంథాలయాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు.బుధవారం స్థానిక గ్రంథాలయ శాఖ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి ప్రకాష్,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,సర్పంచ్ కొమ్ము దీపికాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు అభివృద్ధి చేసేందుకు ప్రజలు,నాయకులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు గ్రంథాలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు సూచించారు.ఉద్యోగులు,నిరుద్యోగులు, విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చే విధంగా సిబ్బంది చూడాలని వారు సూచించారు.గ్రంథాలయాల వల్ల కలిగే లాభాలను సిబ్బంది అందరికి తెలియజేయాలని వారన్నారు.ప్రతి రోజు గ్రంథాలయానికి రావడం వల్ల యువతీ,యువకులు,విద్యార్థులు విజ్ఞానం పెంచుకోవచ్చని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయశాఖ స్థానిక అధికారి రాంమోహన్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీ,ఎంఈవో మస్తాన్‌వలి,, కృపేందర్‌రెడ్డి,రాంమోహన్‌రెడ్డి,మహబూబ్ బాషా,రామ్ కుమార్,ఆస్పరి నరేంద్ర,టైలర్ రంగన్న,సీమరత్నం ఎడిటర్ రామాంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

**జూపాడుబంగ్లా, జనవరి 11 ప్రభాతవార్త :** క్రీడల్లో గెలుపోటములు సహజమని కొత్తపల్లి జెడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, స్థానిక వైకాపా నాయకులు రమేష్ రెడ్డిలు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్యాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. ఓటమి చెందినంత మాత్రాన అధైర్య పడోద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో నందికుంట సర్పంచ్ నారాయణరెడ్డి ,మండల కన్వీనర్ సుధాకరెడ్డి, పాములపాడు మండల కన్వీనర్ నాగరాజు, ఎంపిపి సువర్ణమ్మ,జూపాడుబంగ్లా మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, సర్పంచ్ నాగిరెడ్డి, వైకాపా నాయకులు గోపాల్‌రెడ్డి,చెన్నారెడ్డి, గోవిందు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వసతిగృహం ప్రారంభం

**ఆదోనిటౌన్, జనవరి11, ప్రభాతవార్త ;** మండలంలోని పెద్దతుంబళం గ్రామంలో విశాల పొదుపు గ్రూపు వారి ఆధ్వర్యంలో సీజనల్ వసతిగృహాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దతుంబళం జెడ్పీ పాఠశాల హెచ్ఎం రంగప్ప రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వలసలు వెళ్లిన పిల్లల కోసం విశాల పొదుపుగ్రూపు వారు ఈ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీ సమగ్రశిక్షా వారి సౌజన్యంతో హాస్టల్ ప్రారంభం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల హెచ్ఎం గౌస్, బసప్ప, దాసన్న, ఉపాధ్యాయులు నరసింహులు, ఆంజనేయ, గోవిందరాజులు, వాలంటరీ టీచర్‌లు బసవరాజు, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వం-తెదేపా

**వెల్దుర్తి,జనవరి11,ప్రభాతవార్త :** ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వంను గద్దెదింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,సీనియర్ తెదేపా నాయకులు పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 14వ వార్డులో బలరాంగౌడ్,పుల్లగుమ్మిలో నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపడుతున్న విధానాలతో జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరించారు.నిత్యావసర వస్తువులు, గ్యాస్,పెట్రోల్ ధరలు పెరగడంతో ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. తెదేపాను బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.అదేవిధంగా అల్లుగుండు గ్రామంలో సైతం బాలమద్ది అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బొమ్మనరాజశేఖర్‌రెడ్డి, వీరభద్రుడు,మాజీ జడ్పీటిసి ఐజయ్య,నారాయణగౌడ్, యం.బజారు,మోష ,దేవదానం,రాజు,అభి,రాంబాబు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్‌కు ఫేస్ అథెంటికేషన్ అటెండెన్స్‌ను తీసివేయాలి

**వెల్దుర్తి,జనవరి11,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ వర్కర్స్‌కు ఫేస్ అథెంటికేషన్ అటెండెన్స్‌ను వెంటనే తీసివేయాలని,పెండింగ్ బిల్లులు చెల్లించాలని గుంటూరులోని స్త్రీశిశుసంక్షేమశాఖ కమీషనర్ కార్యాలయంలో బుధవారం ఏపి అంగన్‌వాడీవర్కర్స్,హెల్పర్స్ యూనియన్ రాష్ట్రనాయకులు జె.లలిత,హెల్డాఫ్లా ఒన్స్‌లు జెడి శ్రీలతకు వినతిపత్రం సమర్పించారు.అంగన్‌వాడీల వినతిపత్రంపై జెడి స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతినెల అంగన్‌వాడీవర్కర్స్‌కు వేతనాలతో పాటు పెండింగ్‌లో ఉన్న ఈవెంట్,డైట్,విద్యుత్‌చార్జీలు చెల్లించాలన్నారు.రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రిటైర్‌మెంట్ అమౌంట్‌ను ఇవ్వాలన్నారు.అంగన్‌వాడీవర్కర్స్‌కు ప్రభుత్వ ఉద్యోగి అను నమోదు తీసివేయాలని అలా తీసివేయనందున వారు పదవీవిరమణ పొందాక ప్రభుత ్వం అందించే వైఎస్సార్ ఆసరా ఫించన్‌ను ధరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగి అని వస్తుందన్నారు.దీంతో పదవీవిరమణ పొందిన అంగన్‌వాడీలకు నష్టం జరుగుతుందన్నారు.తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించని పక్షంలో ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో చలో విజయవాడ సిఎం క్యాంప్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు.

వార్త



# ఉగాది డెడ్‌లైన్ - స్పందించని లబ్దిదారులు - టెక్షన్‌లో అదికారులు ?

**కోవెలకుంట్ల, జనవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి పారి ప్రభుత్వం ఏర్పాటు చేసినపుడు పేదలందరిక ఇళ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానము చేశారు. అందుకు అనుగుణముగా ఇబ్బడి ముబ్బడిగా ఇళ్ల స్థలాలు ఇచ్చారు. దీనితో తోడు ఇల్లు కూడా మంజూరు చేశారు. అయితే పట్టాలు పుచ్చుకున్నంత వేగముగా ఇల్లు నిర్మించుకోవడము లబ్దిదారులు అసక్తి చూపడము లేదు. దీనితో జిల్లా స్థాయి అదికారులు ఉగాది డెడ్ లైన్‌గా నిర్ణయించారు దీనితో అదికారులో టెక్షన్ మొదలు అయింది. వివరాల్లోకి వెల్లితే ప్రభుత్వం అందరిక ఇల్లు నిర్మించాలనే లక్ష్యముతో ప్రభుత్వస్థలము ఉన్నటో అది లేని చోట లక్షల రూపాయాలు వెచ్చించి కొనుగోలు చేసి వాటిని లైఔట్‌లుగా ఏర్పాటు చేసి పట్టాలు పంపినీ చేసింది. అనంతరము కేంద్ర సహాకారముతో ఇల్లు కూడా మంజూరు చేసింది. అయితే పలు చోట్ల లబ్దిదారులు పట్టాలు తీసుకున్నంత ఉత్సాహముగా గృహాలు నిర్మించుకోవడానికి ముందుకు రావడము లేదు. దీనితో అదికారులకు తలనోప్పులు అరంభము అయ్యాయి. అయితే ప్రభుత్వం చాలా చోట్ల జగనన్న కాలనీలపేరుతో గ్రామాలకు దూరంగ కిలో మీటర్లు దూరము స్థలాలు కేటాయించివది. అలాగే కొన్ని చోట్ల శ్వాశానమునకు అతి చేరువల్లో ఇవ్వడము జరిగింది. మరి కొన్ని చోట్ల నదులు. వాగులు., వంకలు వస్తే ఉప్పోంగే చోట కూడా స్థలాలు ఇవ్వడము జరిగింది. అనంతరము మొదటి విడతగా ఇళ్లను మంజూరు చేశారు. అసమయంలో ఇళ్లు ప్రభుత్వమే కట్టించి ఇస్తామని చెప్పారు. దీనితో చాలా మంది లబ్దిదారులు అసక్తి చూపారు. అయితే ప్రభుత్వం నిర్ణయములో మార్పు రావడము జరిగిందని లబ్దిదారులవాదన. అయితే కొంత మంది వత్తిడి వల్ల నిర్మాణాలు చేసుకున్నారు కాని నూటికి 80శాతము బైస్ వరకు నెట్టుకునివచ్చారు. దాని వరకే వారికి



దాన్యము అరబోయడానికి కళ్లాలుగా మారిన ఇళ్లపట్టాలు

తడిచి మోపేడే అయిందని చాలా మంది లబ్దిదారులు అక్కడే నిలిపి వేశారు. అలాగే కొన్ని గ్రామాల్లో అసలు నేటి వరకు పునాదుల కూడా తీసిన డాఖనాలు లేదు. అలాంటి వాటిలో కోవెలకుంట్ల మండలంలోని గుల్లదుర్తిలో స్థలాలు ఇచ్చిన 172మందికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసింది. అక్కడ నేటికి కనీసము గుంత కూడా తీయలేదు. అలాగే చిన్నకొప్పెర్ల గ్రామంలో 73మందికి ఇళ్లు మంజూరు కావడము జరిగింది. అక్కడిదే తంతు, అలాగే అమడాల గ్రామంలో 133మంది ఇల్లు మంజూరు చేశారు కాని అక్కడి శ్వశానములో పట్టాలు ఇచ్చారని ఏ ఒక్కరు స్థలములో నుండి పిడికెడు మట్టిని తీయలేదు. అలాగే దోరాశి గ్రామంలో గ్రామానికి చివర అనే నినాదము స్థలాలు కోసం పంపిణీ చేసిన భూమూల్లో ప్రస్తుతము రైతులు దాన్యము అరబెట్టడానికి కళ్లాలు చేసుకున్నారు. ఇక్కడ కూడా 78మందికి ఇల్లు మంజూరు చేసింది కాని ఒక్కరు కూడా గుంత కూడా తీయలేదు. అలాగే కలుగొట్ల గ్రామంలో ఏకంగా 186మందికి ఇల్లు మంజూరే చేశారు అయితే ఇచ్చిన స్థలాలు గ్రామానికి కిలో మీటరు దూరమునకు పైగా ఇచ్చారు. అక్కడికి వెల్లి ఇల్లు నిర్మాణము చేయడానికి ఎవరు సాహసించడము లేదు. ఒకరిద్దరు నిర్మించుకున్నా మిగతా వారి వాదన బిన్నము ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తామని నాడు చెప్పారు. నేడు మమ్ములను నిర్మాణాము చేసుకోవాలంటే ఎలా అనే వాదనను వినిపిస్తున్నారు. ఇలాంటి తరుణంలో జిల్లా స్థాయి అదికారులు మండల స్థాయిలోని రెవెన్యు మండలపరిషత్ అదికారుల మెడపై కత్తి పెట్టింది. దీనితో రాత్రులు వారు గ్రామాలు వెల్లి లబ్ద్దిదారులతో మాట్లాడుతున్నారు. కాని వారి నుండి ఒకే సమాదానము. మీరే కట్టిఇస్తామాన్నారు. అలాగే మీరు ఇచ్చే 1.80లక్షలతో ఇల్లు ఎలా నిర్మాణము జరుగుతుందని ప్రశ్నిస్తున్నట్లు అదికారులు అంటున్నారు. దీనితో తోడు పొదుపలు సంఘాల్లో ఉన్న వారికి బ్యాంకు ద్వారా ఇచ్చే 35000తిరిగి వడ్డీ కలిపి చెల్లించాలి కదా అనే అదికారులు ముందరే కరాఖండీగా చెబుతున్నారు. దీనితో ఏమి చేయాల్లో అర్థము కాకా అదికారులు టెక్షన్‌లో ఉన్నారు. ఉగాది టెక్షన్‌తో అదికారులు నిద్రలో కూడా కలువరడ పడుతున్నట్లు సమాచారము. దీనితో అయా గ్రామాల వైసిపి నాయకులను పిలిపించి చర్చలు జరుపుతున్నారు. అయితే గతంలో అంటే టిడిపి అదికారములో ఉన్న సమయంలో లబ్దిదారులు అదికారులు వెంట పడేవారు ఇళ్ల బేస్, రెంటల్ ,రూప్ అంటు కాని ఇప్పుడు అది రివర్సు అయింది. అదికారులు లబ్దిదారుల కోసం గ్రామాలకు వెల్లి వారి కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించింది. ఏమిటి దేవ రహశ్యము అర్థము కావడము లేదు. ఏదీఏమైన మరీ చర్చలు పలించి అదికారులు లబ్దిదారులు ఇళ్లు నిర్మిణము ప్రారంబిస్తే మండల స్థాయి అదికారుల టెక్షన్ తగ్గాలని అవిద్దాం

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



గూడూరులో వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం నూతన 2023 సంవత్సరానికి సంబంధించిన వార్త క్యాలెండర్‌ను కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికల ఆవశ్యకత ఎంతో మహోన్నతమైందన్నారు. ఇటు ప్రభుత్వాలకు, అటు ప్రజలకు వారధిగా కుంటూ వారు చేస్తున్న సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. మారుతున్న కాలానుగుణంగా పత్రికా సామ్రాజ్యంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చినా దిన పత్రికలలో వచ్చే వార్త ప్రభావాలు ఎంతో కీలకమన్నారు. అందుకే దిన పత్రికలకు ఉన్న స్థానం ఎన్నటికీ చెదరదన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు అస్లాం, లక్ష్మన్న, కౌన్సిలర్లు ఖలీల్ భాష, దస్తగిరి, మద్దిలేటి, నందకిశోర్, టీచర్ కిశోర్, బజారి, విజయుడు, మునగాల సర్పంచు రామాంజినేయులు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్. వెంకటేశ్వర్లు, పట్టణ వైకాపా కన్వీనర్ ఆబేలు, వైకాపా నాయకులు పాముల శివ, దండు శ్రీను, రామక్రిష్ణ, సుధాకర్‌లు ఉన్నారు.

## క్రీడా కారులు గెలుపోటంలను సమానంగా చూడాలి

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త :** క్రీడా కారులు ఆడే ఆటలలో గెలుపోటములను సమానంగా చూడాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారలకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జగనన్న సైనం ఈ క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో ఆయా గ్రామాల నుంచి వచ్చిన 60 జట్లు పాల్గొనగా ఇందులో మొదటి విజేత కర్నూలు జట్టు గెలుపొందగా, రెండవ స్థానాన్ని గూడూరు, మూడవ స్థానంను సి. బెళగల్ గ్రామాలకు చెందిన జట్లు గెలుపొందాయి. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రూ. 40వేలు అందజేశారు. రెండవ బహుమతిని నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు రూ. 25వేలు, మూడవ బహుమతిగా అస్లాం రూ. 15వేలు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ రెండవ చైర్మన్ లక్ష్మన్న, పట్టణ వైకాపా కన్వీనర్ ఆబేలు, మునగాల సర్పంచు రామాంజినేయులు, మాజీ జడ్పీటిసి ఎల్. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఖలీల్ భాష, దస్తగిరి, మద్దిలేటి, నందకిశోర్, కుమార్, విజయుడు, కలాం, బజారి, టీచర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడోరోజు ఎమ్మెల్యే పర్యటన

**మద్దికెర, జనవరి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెర గ్రామ సచివాలయం 3,4లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మూడురోజు పర్యటించారు. ముందుగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు కుల, మత, పార్టీలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. అవ్వతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ మీ బాగోగుల కోసమే మీ మనవడు ఫించన్‌ను దశలవారిగా పెంచుతున్నాడన్నారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థ ద్వారా పేదల ముంగిట ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం దారిలో ఉన్న పాఠశాలకు వెళ్లి చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ మద్యాహ్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు బాగా చదవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవి

## దివ్యాంగురాలికి బాసటగా నిలిచిన తండ్రికూతురులు

**కోవెలకుంట్ల, జనవరి 11, ప్రభాతవార్త :** అమె ఒక అబాగ్యురాలు రెక్కాడితేగాని డొక్కాడదు, నాల్గు ఇల్లు పాచీ పని చేస్తే గాని పూట గుడవదు అలాంటి అ వృద్ధిరాలికి మాయదారి రోగము సంభవించి మంచాన పడగా అసుపత్రికి వెల్లితే కాలు తీసివేశారు. అలాంటి అబాగ్యురాలైన దివ్యాంగురాలికి వైసిపి నాయకుడైన చిక్కేపల్లి రామకీష్ణారెడ్డి, అయన కూతరు ట్రాన్సుకో ఎఈ బాసటగా నిలిచిన వైనము ఇది. కోవెలకుంట్ల పట్టణంలోని క్షరామ నగరుకు చెందిన మంగలి చిన్నమ్మ అనే వృద్దురాలు ఇళ్లలో పాచీ పని చేసుకుంటు పొట్టనింపుకుంటుంది. ఇలాంటి కటిక పేదరాలుపై విధి వక్రీకరించింది. ఉన్నటుండి అ చిన్నమ్మకు మెకాలి కింద పిక్కపై నల్లగా కంది పోవడము జరిగింది. అయితే అమె దానిని లెక్క చేయకుండా అలాగే ఇళ్లలో పాచీ పని చేసుకునేది. అది అదికమై నడువ లేనిస్థితి రావడములో కర్నూలకు అసుపత్రికి వెల్లగా అక్కడ అమె కాల్లును



నిత్యావసర సరుకులు అందిస్తున్నచిక్కేపల్లిరామకృష్ణారెడ్డి

తోడల వద్దకు తొలగించారు. దీనితో ఇళ్లల్లో పాచీ పని చేస్తేనే కడుపు నిండేది. అలాంటి అమెకు పూట గడువడము కష్టముగా మారింది. ఇలాంటి సమయంలో గంతలో తమ ఇంట్లో పాచీ పని చేసిన చిన్నమ్మ బాదను అర్థము చేసుకున్న కోవెలకుంట్ల వైసిపి నాయకుడు చిక్కేపల్లి. రామకృష్ణారెడ్డి కర్నూల్లో ట్రాన్సుకో విజిలేన్సులో ఎఈఈగా పని చేస్తున్న చిక్కేపల్లె బార్గవి చిన్నమ్మకు బాసటగా నిలిచింది. దీనితో కోవెలకుంట్లలో ఉన్న తన తండ్రి రామకృష్ణారెడ్డికి చెప్ప వెంటనే చిన్నమ్మ తినడానికి కావల్సిన నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరడముతో కూతురు చెప్పిందే అలశ్యము బుదవారము ఉదయమే రామకృష్ణారెడ్డి శ్రీరామనగరులో ఉన్న చిన్న ఇంటి వద్దకు వెల్లి అమెకు సరిపడు నిత్యవసర సరుకులు బియ్యము మొదలుకుని అన్ని వస్తువులను అందించారు. అ వెంటనే తనకు అసుపత్రికి డబ్బులు ఇప్పించాలని బాదితురాలు కోరగా వెంటనే అసుపత్రి ఖర్చులకు కూడా నగదును రామకృష్ణారెడ్డి అందించారు. ఒక అబాగ్యురాలు. దీనికి తోడు దివ్యాంగురాలికి బాసటగా నిలిచచి తండ్రి కూతురులకు కాలనీవాసులు కృతజ్ఞతలు చెప్పారు. ఈయన వెంట డాక్టరు వెంకటేశ్వరరెడ్డి రెడ్డిపల్లె సూర్యనారాయణరెడ్డి సియన్ మోహన్‌రెడ్డి, గజ్జలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అంధించడం జగనన్నకే సాధ్యం-ఎమ్మెల్యే



అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే

**నందికొట్కూరు, జనవరి 11, ప్రభాతవార్త:** అర్హత కలిగిన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అంధించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగనన్నకే సాధ్యమని అక్కలు, చెల్లెమ్మలు ఆయన ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన ప్రతి ఇంటి తలుపు తట్టుతు వారికి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం నుండి లబ్ది పొందిన మొత్తాన్ని వివరిస్తు, ఇంకా సమస్యలు ఏమైన ఉంటే తెలపాలని సూచించారు. దీంతో పించన్ రాలేదని స్తానికులు ఆయన తెలుపగా వెంటనే ఆయన స్పంధిస్తూ ప్రతి అర్హునికి ఎవరి ప్రమేయం లేకుండా పార్టీలు, కులమతాలకు అతీతంగా పథకాలు వస్తాయని ఇందులో ఆందోళన చెందవలసిన అవసరం లేదని సంభంధింత అధికారులను సర్వే చేసి వారి సమస్యను పరిష్కారించాలని తెలిపారు, డ్రైనేజీలు, రోడ్లు దశలవారిగా పూర్తి చేస్తామని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న పాదయాత్రలో జగనన్న ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చిన ఘనత సి. యం. కే దక్కుతుందన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రాష్ట్ర ప్రభుత్వం పిల్లల పౌష్టికాహారం, గర్భణీలకు, బాలింతలకు ఇచ్చే ఆహారం మెను ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారాన్ని వారికి అంధించాలని, సమయపాలన పాటిస్తూ, శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్‌షుకూర్, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ హరిసర్వోత్తమరెడ్డి, తహసిల్దార్ పుల్లయ్యయాదవ్, యం. పి. డి. ఓ. శోభారాణి, ఈఓఆర్డీ సుబ్రమణ్యంశర్మ, మండల వ్యవసాయశాఖ ఏఓ బి. శ్రావణి, విధ్యుత్ ఏ. ఇ. రాములునాయక్, ఐ. సి. డి. యస్. సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, పట్టణ సి. ఐ. విజయబాస్కర్, ఎస్సై ఎన్. వి. రమణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పథకాల మాటున అధికార పార్టీ ప్రజాధనాన్ని దోచుకుంటుంది - ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**బేతంచెర్ల, జనవరి11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాల మాటున అధికార పార్టీ నాయకులు ప్రజాధనాన్ని కోట్లల్లో దోచుకుంటూ దాచుకుంటున్నారని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 10వ వార్డులో కౌన్సిలర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 10వ వార్డు టీడీపీ శ్రేణులు గజమాలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం కొలుములపల్లెకు చెందిన జీవన్ చౌదరికి రూ. 1,63,144లు సంక్షేమ పథకాలు అందించినట్లు ఇటీవల వలంటరీలు, వైసీపీ నాయకులు బుక్‌లెట్ అందజేశారని అయితే మూడేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా తన బ్యాంకు ఖాతాకు జమ కాలేదని బాధితుడు తెలిపారన్నారు. బాధితుడితో కలిసి మాట్లాడిన సుబ్బారెడ్డి జీవన్ చౌదరిది ఒక మచ్చు తునకేనని ఇలా రాష్ట్రంలో ఎంతో మంది పేర్ల మీదుగా కోట్ల రూపాయలను సంక్షేమ పథకాలతో అధికార పార్టీ నాయకులు కాజేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి కేవలం నాయకులు, కార్యకర్తలు దోచుకోవడం, దాచుకోవడం పనిగా పెట్టుకున్నారని ఇలాంటి వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి దోపిడీదారులకు ఓటుతో బుద్ధి చెప్పి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే టీడీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సలహాదారుడు తిరుమలేష్ చౌదరి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, మాజీ ఎంపిటిపి జాకీరుల్లా బేగ్, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్, వాణిజ్య కమిటీ అధ్యక్షులు రేగటి భీమారెడ్డి, ఎండోరి మహేష్, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసయాదవ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు లోకేష్ గౌడ్, ఫయాజ్, మండల బీసీసెల్ అధ్యక్షులు చంద్ర, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూటం శివ, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి వంశీ, ఆవుల రామకృష్ణ, నల్లారెడ్డి, వెంకటస్వామి, జగదీష్ తదితరులు ఉన్నారు.

## దేవస్థానం వర్సేస్ దర్మకర్తల మండలి నడుమ లుకలుకలు

అవినీతి జరుగుతుందని వెల్లడిపరచిన దర్మకర్తల మండలి ఆధ్యక్షులు



వివారాలు వెల్లడిపరుస్తున్న ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి11, ప్రభా తవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రం భక్తిపారవ శ్యంకు నెలవు. నిత్యం భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తు ఆ శ్రీశైల భ్రమరాంబ సమేత, మల్లికార్జునస్వామివార్లను ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. భక్తులకు మెరుగైన సౌకార్యలకు, అబివృద్ధి పనులకు పునాదులు వేస్తున్నామని చెప్తున్నా దేవస్థానం మరియు దర్మకర్తల మండలి నడుమ లుకలుకలు ఒక్కోక్కటిగా బయటకు పోక్కు తుండడం క్షేత్రంలో చర్చా నీయాంశంగా మారింది. దేవస్థానం అదికారుల నడుమ, దర్మకర్తల మండలి మధ్య సయేధ్యా కోరత, కోల్డువార్ నడుస్తుందన్న విషాయాలు గుప్పుమంటున్నాయి. ఇందుకు నిదర్శనం బుదువారంనాడు దర్మకర్తల మండలి సమావేశ అనంతరం ఆద్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి తాను బసచేసే కాటేజి వద్ద మీడియాతో మాట్లడుతూ శ్రీశైలదేవస్థానంలో గత నవంబర్ నెలలో ఒక్క లడ్డూ తయారి ముడిసరుకుల కోనుగోల్‌లోనే రూ. 42 లక్షలు తేడా వచ్చిందని మార్కెట్ దర కన్న తేడా వచ్చిందని వివరించారు. దానిపై కమీషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, గతంలో కూడా బోర్డు మీటింగులో కూడ టేండర్‌ను రద్దు చేసి ప్రత్యమ్నాయం చూసుకోని రద్దుపరచమని తెలియపరచడం జరిగిందని వేల్లడిపరిచారు. ఈ విషయంపై సంబందిత ఈఓను అడిగితే తమకు కమీషనర్ నుండి ఎటువంటి ఉత్తర్వులు అందలేదని తెలియపరిచారన్నారు. అదే విధంగా పలు అంశాలను కూడా వెల్లడిపరిచారు. ఇది అదికారుల నిర్లక్ష్యం అని, ఇంత దారానాన్ని మేము ఎక్కడ చూడలేదని చెప్పారు. ఆద్యక్షులు చెప్పకనే చెప్తూ దేవస్థానంలో అవినీతి జరిగిపోతందనే రితీలోనే వివరించారు. ఈ నేపధ్యాంలోనే దేవస్థానం ఈఓ ఎస్. లవన్న మాత్రం ఎటువంటి అవకతవకలు జరగటం లేదు అన్ని నిబందనల ప్రకారమే జరుగుతున్నాయని వెల్లడిపరచడం జరుగుతుంది. దేవస్థాన దర్మకర్తల నడుమ, దేవస్థానం అదికారుల మధ్య ఇంకా ఎన్ని అవాంతరాలు దాగి ఉన్నాయే వెచిచూడాల్సి ఉంది. ఈ అంతర్గత పోరు ఒక్క సారిగా బయటపడడంతో మీడియా మాధ్యామాలలో, దినపత్రికల్లో రావడంతో మరింత ముదిరి పాకానపడ్డాయినట్లాయింది. ఈ ఇంటిపోరును ఏ విధంగా దేవదాయశాఖ ఉన్నాతాదికారులు, ప్రభుత్వం ఏ విదంగా చక్కబెట్టుతుందో వెచిచూడాల్సి ఉంది.

## నారా లోకేష్‌ను కలిసిన తెలుగు యువత నాయకులు

- వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకై కృషి చేయాలని పిలుపు

**కౌతాళం, జనవరి11, ప్రభాతవార్త ;** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్‌ను తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు బుధవారం కలిశారు. నారా లోకేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించి బుద్ధుడి ప్రతిమను అందజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై వివరించారు. త్వరలో జరగబోయే యువగళం పాదయాత్ర గురించి, మంత్రాలయం టీడీపీ పార్టీ బలోపేతం కోసం కొన్ని మార్పులు గురించి చర్చించారు. 2024లో తప్పకుండా బీసీలకు న్యాయం జరుగుతుందని, పార్టీ టికెట్ ఇస్తామన్న దానిపై స్పందించినట్లు చెప్పారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న బీసీ నాయకులు అందరూ పార్టీ గెలుపు కోసం కష్టపడి కలిసిమెలిసి పని చేయాలని నారా లోకేష్ సూచించడం జరిగిందన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ప్రజలు మార్పు



కోరుకుంటున్నారని తమదృష్టికి వచ్చిందని చెప్పారు. కలిసిగట్టుగా పనిచేసి 2024 ఎన్నికల్లో వైసీపీని ఓడించి టీడీపీ పార్టీ జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు లింగేష్, వలి, కృష్ణ, నాగరాజు, రామంజి, శ్రీరామ్, సురేష్, షేక్, షఫీ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న విష్ణుస్తోత్ర కంఠస్థ పఠన పోటీలు



**కర్నూలు న్యూసిటీ, జనవరి 11, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆద్వర్యంలో ఫిబ్రవరి 1న అచ్చుతాష్టకం, విష్ణు సహస్రనామ స్తోత్ర కంఠస్థ పఠన పోటీలు కర్నూలు సి క్యాంపులోని తితిదే కళ్యాణమండపం నందు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. 10సం॥ల లోపు విద్యార్థులకు అచ్చుతాష్టకం, 10నుండి 15సం॥లలోపు విద్యార్థులకు విష్ణు సహస్రనామ స్తోత్ర కంఠస్థ పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్నూలులోని గోదాగోకులం నందు ఇందుకు సంబంధించిన సాహిత్యాన్ని పరమహింస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ ఆవిష్కరిస్తూ విద్యార్థులలో భక్తిభావన పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడగలవన్నారు. ఈ కార్యక్రమాఆలకు ఉపాధ్యాయులు, పాఠశాలల యజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు గుప్త, పాలాది సుబ్రమణ్యం, సుదర్శనాచార్యస్వామి, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూర్పాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9059802265ను సంప్రదించగలరు.

## అనుమతులు లేని మరబోట్లు , పుట్టీలు నదుల్లో నడిపితే సీజ్



అధికార్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నంద్యాల, జనవరి 11, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం సంగమేశ్వరం, సిద్దేశ్వరం సమీపంలోని కృషాణనదిలో మరబోట్లు, పుట్టీలు నడిపేందుకు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ అన్నారు. నదుల్లో మరబోట్లు, పుట్టీలు నడిపేందుకు డైరెక్టర్ ఆఫ్ ఫోర్ట్స్, ఏపి కాకినాడ రేవు నుంచి లైసెన్సులు పొందాల్సి ఉంటుందని, బోటు సామర్థ్యం, భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని లైసెన్సులు మంజూరు చేస్తారన్నారు. జలవనరుల శాఖ నది లోతు నీటి సామర్థ్యాన్ని బట్టి దారులను నిర్ణయిస్తూ అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగే సింగోట్టం జాతరకు నంద్యాల జిల్లా నుండి తరలివెళ్ళే ప్రయాణికులకు భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసే నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రఘువర్‌రెడ్డితో కలిసి పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్, మత్స్యశాఖ, టూరిజం అధికారులతో కలెక్టర్ చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలోని సంగమేశ్వరం, సిద్దేశ్వరం ప్రాంతాలకు చెందిన మరబోట్లు, పుట్టీలు క్రిష్ణానదిలో నడిపేందుకు అనుమతులు లేనందున నిషేదిస్తూ ఆంక్షలు విధిస్తున్నట్లుగా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రాంతం వారి మరబోట్లు, పుట్టలకు లైసెన్సులు ఉన్నట్లైయితే అందులో ప్రయాణించే ప్రయాణికుల నుండి ఒక్కోక్కరికి రూ. 30లు చొప్పున రాయల్టీ వసూలు చేసి సంభంధిత గ్రామ పంచాయితీకి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సంభంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికుల భద్రతా కారణాల దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందు కోసం పోలీసు, రెవెన్యూ, విపత్తులశాఖ, ఇరిగేషన్, ఫిషరీస్ తదితరశాఖలతో ఆయా శాఖలతో పికెటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంఘమేశ్వరం, సిద్దేశ్వరం ఘాట్ల మధ్యబోట్ల నిర్వహాణ, సంభంధిత ఘాట్ల నుండి సోమశిల వరకు మరబోట్లు, పుట్టీలు నడిపితే సంభంధిత బోట్లను సజ్ చేసి కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సింగోట్టం జాతరకు వెళ్ళే ప్రయాణికులకు నందికొట్కూరు, ఆత్మకూరు ఆర్టీసి డిపోల నుండి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, ఆర్. డి. ఓ. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగిస్తున్న వైసిపి

- మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి

**గోనెగండ్ల, జనవరి 11, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని మాజ ఎమ్మెల్యే, ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని కొత్త బోదెపాడు, కున్నూరు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడిపి జెండావిష్కరణ చేశారు. అనంతరం తెదేపా వ్యవస్థాపకులు కీ. శే నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి కి. శే బివి మోహన్‌రెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జయనాగేశ్వరరెడ్డి అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలో నిరుద్యోగ సమస్య, అడ్డగోలు నిత్యావసర ధరలు, మద్యపానం, ఇసుక మాఫియా, రోడ్ల సమస్య, నిధుల దుర్వినియోగం, గిట్టుబాటు ధరలు తదితర సమస్యలు అడిగి తెలుసుకుని 9261292612నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చికిత్సల నుంచి కోలుకోలేక వ్యక్తి మృతి

**గడివేముల, జనవరి11, ప్రభాతవార్త ;** చికిత్సల నుంచి కోలుకోలేక బాలచంద్రుడు అనే వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 9వ తేదీన సాయంత్రం 5;30 గంటలకు గడివేముల మండలంలోని దుర్వేసి గ్రామానికి చెందిన ఉప్పరి బాలచంద్రుడు(40) అనే వ్యక్తి తన భార్య ఉప్పారి భారతి కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి గతేడాది జూలై నెలలో మృతిచెందింది. భార్య మృతిచెందినప్పటి నుంచి మానసికంగా కుంగిపోయాడు. బాధపడుతూ ఒంటరిగా ఉండలేక జీవితంపై విరక్తి చెందిన చనిపోవాలనే ఉద్దేశ్యంతో దుర్వేసిలో తాను కౌలుకు తీసుకున్న పొలంలో ఈనెల 9వ తేదీన పురుగుమందు తాగి, ఇంటికి వచ్చాడు. ఇంటి వద్ద వాంతులు చేసుకుంటూ ఉండగా తోటి బంధువులు ఆయనను నంద్యాల ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సల కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సల నుంచి కోలుకోలేక బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో మృతిచెందిన మృతుని అన్న ఉప్పరి ఆంజనేయులు తెలిపారు. ఉప్పరి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**ఆదోనిటౌన్, జనవరి11, ప్రభాతవార్త ;** స్థానిక మున్సిపల్ పాఠశాలలో ఎంటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయా మున్సిపల్ పాఠశాలల హెచ్‌ఎంలు మల్లికార్జున, అలీంసిద్ధికీ చేతులమీదుగా ఆ పాఠశాల 50 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను బాగా చదివి ప్రతిభ చూపాలన్నారు. స్కాలర్‌షిప్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతియేటా రూ.12 వేలు చొప్పున ఆరు సంవత్సరాల వరకు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మెటీరియల్‌ను పంపిణీ చేసిన ఎంటీఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కోటన్న, బసవరాజు, చంద్రమౌళి, శర్మ, ప్రతాపరెడ్డి, నూర్‌ఉల్‌హక్, అంతుల్, స్వాతి, వెంకటేశ్వర్లు, రమేష్‌రావు, సుధాకర్, మహేష్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు

**గడివేముల, జనవరి11, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో బుధవారం టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ (గడివేముల ప్రీమియర్ లీగ్) పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సీబీ ఎలెవెన్ టీం గడివేముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపుగా 35 టీంలు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. క్రికె పోటీల ప్రారంభోత్సవానికి గడివేముల ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య, దాతలు, జెడ్పీటీసీ సభ్యులు ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి, భారత్ గ్యాస్ రవికిరణ్, శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల హెచ్‌ఎం రామేశ్వరరావు, బాలచిన్ని, బురుగుల శీను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ క్రీడలతో యువత స్నేహభావాలు పెంపొందుతాయన్నారు. జెడ్పీటీసీ సభ్యులు ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. భారత్‌గ్యాస్ రవికిరణ్ మాట్లాడుతూ క్రీడలు శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాలబారినపడే అవకాశం ఉంటుందన్నారు. శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల హెచ్‌ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా ఈ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యవసాయ రంగంలో రాణించాలి

### - ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు సాధ్యం

**మిడుతూరు, జనవరి11, ప్రభాతవార్త ;** యువత వ్యవసాయ రంగంలో రాణించాలని, ప్రకృతి వ్యవసాయంతోనే అధిక లాభాలు సాధ్యమని రిటైర్డ్ ప్రొఫెసర్ ఖతీబ్‌సయ్యద్‌ముస్తఫా పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మిడుతూరు మండలంలోని దేవనూరు, మాసపేట గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ కర్నూలులోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ఎంఏ సోషల్ వర్క్ కోర్సు పూర్తి చేసి ప్రకృతి వ్యవసాయంపై రీసెర్చ్ చేయాలనే ఉద్దేశ్యంతో పాలేకర్ గారి పద్ధతుల్లో సిరి ధాన్యాలు, వరి, కంది, పత్తి, శనగ పంటలను సాగుచేస్తున్న యువరైతులైన షేక్‌హిమాయతుల్లా, షేక్‌ఫిరోజ్‌బాషా వ్యవసాయ క్షేత్రాలను ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్ ముస్లీం యూనివర్సిటీకి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ ఖతీబ్‌సయ్యద్‌ముస్తఫా సందర్శించారు. దేవనూరులో కొత్తరకం శనగ ఎన్ బెగ్-776ను పరిశీలించి పంట ఆరోగ్యం, దిగుబడి సంతృప్తికరంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. పొలంలో దేవనూరు విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ షేక్‌హుసేన్‌బాషాను అడిగి ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను, దీని ద్వారా రైతులకు మరియు సమాజానికి జరిగే లాభాలను అడిగి తెలుసుకున్నారు. కొర్రలను పండిస్తూ సొంతంగా మార్కెట్ చేస్తున్న విద్యార్థులను గురించి ఐఎంఆర్ పుస్తకంలో వీరిద్దరి గురించి చదివిన తాను వివరాలు తెలుసుకుని ఎంతో ఆసక్తితో ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. చదువుకుని వ్యవసాయం చేస్తున్న తమ పిల్లలను ప్రోత్సహిస్తున్న వీరి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. పెరుగుతున్న జనాభాకు తగినంతగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పండించడానికి దేశ యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**ఆదోనీరూరల్, జనవరి11, ప్రభాతవార్త ;** అఖిల భారత వడ్డే ఓబన్న సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక విశ్వకాంచన పరిషత్ కార్యాలయంలో ఓబన్న 216 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌జైన్, బీజేపీ సీనియర్ నాయకులు బద్దినారాయణప్ప, టీసీ సంఘం నాయకులు దస్తగిరినాయుడు, చెన్నబసప్ప పాల్గొని ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరజాతి ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో సమానంగా బ్రిటీష్ వారిని ఎదిరించి ముప్పుతిప్పలు పెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ నాయకులు మహేశ్ శ్రీనివాస్, మహదేవ్, మోహన్, బాలాజీ, గోపీ, ఈరన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి-ఎంఇఓ ఇందిర



**వెల్దుర్తి, జనవరి11, ప్రభాతవార్త :** విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఎంఇఓ ఇందిర అన్నారు.మండలంలోని నర్సాపురం,ఎస్.వెంకటాపురం,ఎంపిపిఎస్ పాఠశాలలను ఆమె ఆకస్మికతనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు.తరగతి గదిలో ఆమె ఉపాధ్యాయునిగా కూర్చొని విద్యార్థినీ,విద్యార్థుల చేత చదివించి,వ్రాయించారు.మధ్యాహ్నభోజనాన్ని మెనూ ప్రకారమే వడ్డించాలన్నారు.నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి

## రూ.లక్ష విరాళం

**బనగానపల్లె, జనవరి11, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి గుంటూరు నగరానికి చెందిన లక్ష్మివెంకట మస్తాన్‌రావు రూ.1,00,116ల విరాళాన్ని ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్ మరియు పి.ఆర్ వెంకటేశ్వరరెడ్డిలకు ఆలయం వద్ద బుధవారం అందజేశారు.ఆలయం వద్ద జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను గుర్తించి తన వంతుగా విరాళాన్ని అందజేసినట్లు దాత తెలిపారు.ఇందుకు ఆలయం తరుపున ఈవో రామానుజన్ దాత లక్ష్మివెంకట మస్తాన్‌రావును ఆలయ మర్యాదలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రబీ సీజన్‌లో ప్రతి రైతు పంటల నమోదు చేయించుకోవాలి

**గడివేముల, జనవరి11, ప్రభాతవార్త ;** మండలంలోని చందుకూరు గ్రామంలో బుధవారంనాడు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి టి.మోహన్‌రావు పర్యవేక్షించారు. రైతులకు ఈ పంటల నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ఈ పంట నమోదు వల్ల అనేక ప్రయోజనాలు రైతులకు ఉన్నాయన్నారు. వైఎస్సార్ ఉచిత పంటలబీమా పథకం, ధాన్యం సేకరణ, పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు వంటటివి పొందవచ్చని రైతులకు తెలియజేశారు. పీఎం కిసాన్ ఈనెల 15వ తేదీ వరకు తప్పులు సవరించుకునేందుకు అవకాశం ఉందని, రైతులందరూ రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి తప్పులు సవరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి కూలీల సంఖ్య పెంపుకు కృషి

**ఓర్వకల్, జనవరి11 ప్రభాతవార్త ;** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యాలయంలో బుధవారం శివనాగప్రసాద్, ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఉపాధిహామీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధి కూలీలను ప్రతి గ్రామంలో 2022-23, లేబర్ బడ్జెట్ టార్గెట్‌కు తగ్గట్లుగా కూలీలను పెంచడం జరిగిందన్నారు. సమీక్షలో భాగంగా పని ప్రదేశంలో ఏర్పాటు చేసే నిత్యావసరాల్లో టార్పాలిన్‌తో పాటు షేడ్ నెట్‌ను ఏర్పాటు చేసే క్రమంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్‌లకు వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్ చేతుల మీదుగా టార్పాలిన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీలో పి.కుమార్, సాయినాథ్, ఈసీ మధు, వెంకటకృష్ణ, ఉపాధి టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**గడివేముల, జనవరి11, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకునిబుధవారంనాడు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో 19 గ్రూపులు పాల్గొన్నాయి. నిత్యం పుస్తకాలతో తరగతి గదుల్లో కుస్తీలు పడే విద్యార్థినీలు తమ సృజనాత్మకతను వెలికితీసి అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.1500, రెండో బహుమతి రూ.1000, మూడో బహుమతి రూ.500 పాఠశాల హెచ్‌ఎం రామేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన తెలుగుదనాన్ని తెలిపే పండగ సంక్రాంతి అని చెప్పారు. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ముచ్చటగొలిపేలా ముగ్గుల అలంకరణలో విద్యార్థిణులు పోటీ పడ్డారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 1ను రద్దు చేయాలి - సీఐటీయు

**బేతంచెర్ల, జనవరి11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్ల పై బహిరంగ సభలు,ర్యాలీలు నిర్వహించకూడదని కార్మిక,ఉద్యోగ,రాజకీయ పార్టీల,ప్రజల హక్కులను కాలరాస్తూ ఇచ్చిన జీవో నంబర్ 1ను రద్దు చేయాలని సీఐటీయు అనుబంధ సంఘాలు బుధవారం పాతబస్టాండ్ నందు రాస్తారోకో నిర్వహించారు.సీఐటీయు మండల అధ్యక్ష,కార్యదర్శులు బాలయ్య,సంజీవనాయుడుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల ఎల్లయ్య,వై.బి.వెంకటేశ్వర్లు,షెబరాణిలు మాట్లాడారు.ప్రజల స్వేచ్ఛను హరించే విధంగా హక్కుల కోసం చేసే పోరాటాలను అణిచివేసే విధంగా తీసుకువచ్చిన నల్ల జీవో నంబర్ 1ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని లేనియెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఎస్ రద్దు చేస్తామని,ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్మిక సంఘాలు,రాజకీయ పార్టీలు,ప్రజల గొంతు నొక్కేందుకు ఇలాంటి జీవోలు తీసుకురావడం దుర్మార్గమైన చర్యని వారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేలాగే పనిచేయాలని పోరాటాలను అణిచివేయాలని జీవోలు తెస్తే మరింత ఉవ్వెత్తున్న ఉద్యమాలు ఉధృతమవుతాయన్నది ముఖ్యమంత్రి గమనించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో భవన,మహిళా,లారీ వర్కర్స్,ఇతర సీఐటీయు అనుబంధ సంఘాల నాయకులు నాగలక్ష్మమ్మ,శ్రీనివాసులు,వెంకటేష్ నాయక్,గుల్జార్‌బీ,రమాదేవి,వరలక్ష్మి,జలంధర్,వెంకటరమణ,అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## వేళలు పాటించని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తప్పవు-డిఎల్‌డిఓ బాలక్రిష్ణారెడ్డి



**వెల్దుర్తి, జనవరి11, ప్రభాతవార్త :** వేళలు పాటించని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తప్పవని డిఎల్‌డిఓ బాలక్రిష్ణారెడ్డి అన్నారు.మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి,వెల్దుర్తి,రత్నాపల్లి,యల్.నగరం గ్రామాల్లోని సచివాలయాలను ఆయన బుధవారం ఎంపిడిఓ శ్రీనివాసరావుతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.సచివాలయం సిబ్బంది,వాలంటీర్లతో డిఎల్‌డిఓ సమావేశం అయ్యారు.ప్రతిరోజు సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఆయుష్మాన్‌భారత్ సర్వేను పూర్తిచేయాలన్నారు.ప్రభుత్వపథకాల అమలుపై వివరించారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదన్నారు.

## పాఠశాలలకు సంక్రాంతి సెలవులు -ఎంఈవో స్వరూప




**బనగానపల్లె, జనవరి11, ప్రభాతవార్త:** పట్టణంలోని మండల విద్య కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారిణి స్వరూప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 12వ తేది గురువారం నుండి 18వ తేది బుధవారం అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.అయితే ఈ సెలవుల్లో ఎవరైనా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వారు తరగతులు నిర్వహించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.అలాగే ఈ సెలవుల్లో పాఠశాలల హెడ్‌మాస్టర్లు నాడు-నేడు పనులను ప్రతి రోజు పరిశీలిస్తు వేగవంతం చేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లైబ్రరీ పోస్టులు విడుదల చేయాలి

**పత్తికొండ, జనవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీ పోస్టులు విడుదల చేయాలని ఏపి లైబ్రరీ సెన్స్ నిరుద్యోగ జెఏసి జిల్లా నాయకులు ఉప్పర నాగరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గరున్న గ్రంధాలయంలో గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ సుభాష్ చంద్రబోస్‌కు ఏపి లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ జెఏసి నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలు,ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కళాశాలలో,గురుకుల,ఏపి మోడల్ స్కూల్స్,కాలేజీలలో లైబ్రరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. గత 12సం॥ల నుంచి ఎటువంటి లైబ్రరీ పోస్టులు విడుదల చేయలేదన్నారు. ఏపిలో దాదాపు 2లక్షల మందికి పైగా లైబ్రరీ సైన్స్ చదివిన నిరుద్యోగులు ఉన్నారన్నారు. పాదయాత్రలో ప్రస్తుత సిఎం జగన్ లైబ్రరీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న లైబ్రరీ కార్యాలయాల్లో నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కోరారు. స్పందించిన గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ ఈ విషయం సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి నిరుద్యోగులకు న్యాయం చేసేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి రామ్‌కుమార్,ఏపి లైబ్రరీ సైన్స్ నిరుద్యోగులు రామాంజనేయులు, శ్రీనివాసులు,రవికిరణ్,చంద్రశేఖర్,వినోద్,శివ,షేక్షావలి,రహిమాన్ తదితరులున్నారు.

## శారీరక దారుఢ్యానికి క్రీడాలు ఎంతోఉపయోగపడుతాయి - జెడ్పీటిసి పుల్యాల దివ్య

**పగిడ్యాల, జనవరి 11, ప్రభాతవార్త :** శారీరక దారుఢ్యానికి క్రీడాలు ఎంతో ఉపయోగపడుతాయనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. జగనన్న సంక్రాతి సంబరాల్లో భాగంగా నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైధానంలో బుధవారం ప్రారంభించారు. మాజీ జెడ్పీటీసి, ఉమ్మడి జిల్లా ఖో- ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమె మాట్లాడుతూ జగనన్న సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో ప్రతిభను కనబరిచి కప్‌సాధించాలన్నారు.నగరాల్లో, జిల్లాలో ఇనోడోర్, అవుట్‌డోర్ స్టేడియంలు ఉన్నాయనీ విన్నాము, కానీ ఎపి శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చోరవతో పగిడ్యాల క్రీడామైదానంలో సమీపంలో ఇండోర్ స్టేడియం మంజూరు చేయించిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి క్రీడాకారుల తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. అనంతరం క్రికెట్‌పోటీలను జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, సంకిరేణిపల్లె సర్పంచ్ యర్రం ప్రభాకరెడ్డి, మండల విద్యాధికారి సుభాన్, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు, ప్రారంభించారు. ఈ కార్యక్రమలో విద్యాసంస్థల అధినేత పుల్యాల రామచంద్రారెడ్డి, పిడీ కృష్ణ, పిఈటి రాగన్న, పల్లె సత్యనారాయణరెడ్డి, కబడీ గోల్డ్‌మెడలిస్టు మోక్షేశ్వరరెడ్డి,క్రీడాశ్రీ తోకల పీతాంబరరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ ఎంపికపై హర్షం

**ఆదోనిలీగల్, జనవరి11, ప్రభాతవార్త ;** ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు కర్ణాటకలోని హుబ్లీ దారువాడలో జరగబోయే జాతీయ యువజనోత్సవాల్లో ఆదోని ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ ఎస్.ఉషారాణి (బీయస్సీ ఫైనల్ ఇయర్) హాజరుకానుండం తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల కరస్పాండెంట్ ధైవాధీనంరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ ఈ జాతీయ యువజనోత్సవాలకు రాయలసీమ విశ్వవిద్యాలయం నుంచి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఎంపిక అవుతారని, ఆ ఎంపిక తమ కళాశాలకు చెందిన విద్యార్థినికి రావడం సంతోషగా ఉందన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో 10 వేల మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఈ సదావకాశాన్ని పొందడం గమనార్హమన్నారు. ఇందుకు కృషి చేసిన ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు ఎం.జొనాథన , వెంకటరామిరెడ్డికి, ఉమాదేవీలను అభినందించారు. కళాశాల చైర్మన్ విట్టా రమేష , యాజమాన్య సభ్యులు సత్యనారాయణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 1ను రద్దు చేయాలని అంగన్‌వాడీ టీచర్ల ధర్నా

**పత్తికొండ, జనవరి11, ప్రభాతవార్త:** జీవో నంబర్ 1ను రద్దు చేయాలని సీఐటీయు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు పత్తికొండ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.జీవో నంబర్ 1ను రద్దు చేయాలని సీఐటీయు నాయకురాలు కాంతమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మిలు మాట్లాడుతూ జీవో నంబర్ 1ను వెంటనే రద్దు చేయాలని అలాగే అంగన్‌వాడీ కార్యకర్తల పై పని భారం ఎక్కువైందని దానిని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉద్యోగులకు అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్‌ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,పింఛన్ సౌకర్యం కల్పించాలని,అర్హులైన వారికి సూపర్‌వైజర్ పోస్టులు ఇవ్వాలని,వయోపరిమితి లేకుండా సినియారిటీ ప్రకారం పరీక్షలు లేకుండా ప్రమోషన్ ఇవ్వాలని,వైఎస్సార్ యాప్‌ను రద్దు చేయాలని,మెనూ చార్జీలను పెంచాలని,గతంలో ఐదు సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్న టీఏలు,డీఏలు ఇవ్వాలని,ప్రభుత్వ పథకాలు అర్హత ఇవ్వాలని,ఉద్యోగభద్రత కల్పించాలని,మరణించిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,రిటైర్డ్ అయిన అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.5లక్షలు ఇవ్వాలని,న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకురాలు అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అధ్యక్షురాలు జ్యోతి,సీఐటీయు మండల కార్యదర్శి గోపాల్,కాశివిశ్వనాథ్,సీనియర్ నాయకులు దస్తగిరి,రాముడు,శోభ,విశాలాక్షి,పద్మ,హసీనా,మాబీ,లక్ష్మి,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లీం అమ్మాయిల వివాహాలకు శాపంగా మారిన విద్యా అర్హత

**కౌతాళం, జనవరి17, ప్రభాతవార్త ;** పేద ముస్లీం అమ్మాయిల వివాహాలకు విద్యా అర్హత శాపంగా మారిందని తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ మండల నాయకుడు రహమాన్ వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే షాదీ తోఫా పథకం పేద ముస్లీం యువతులకు ఉపయోగకరంగా ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లీం అమ్మాయిలకు ఎలాంటి షరతులు లేకుండా రూ.50 వేలను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించేవారన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం ప్రజానీకానికి ద్రోహం చేస్తుందన్నారు. ముస్లీం పక్షపాతి అనే చెప్పుకునే జగన్ ముస్లీంలకు కేటాయించే పథకాల్లో అనేక షరతులు పెట్టి కోతలు విధించడం సరికాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పనిచేసే ముస్లీం నాయకులు మౌనం వీడి ప్రశ్నించాలన్నారు. ఇదే వైఖరి ధోరణి అవలంభిస్తే రాబోయే రోజుల్లో ఈ రాష్ట్ర ముస్లీం ప్రజలు జగన్‌ని ఇంటికి పంపడం ఖాయమన్నారు.

## పేద ప్రజల పెన్నిధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం -ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి

**బేతంచెర్ల, జనవరి11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదలకు నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల పాలిట పెన్నిధిగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిలుస్తుందని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని బలపాలపల్లె గ్రామంలో కొలుములపల్లె సర్పంచ్ చిన్నమద్దమ్మ,స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బాబురెడ్డి,ముర్తుజావలి,నాగరాజులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల అభివృద్ధి కోసం ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రగతికి చిహ్నాలుగా చెప్పుకునే అనేక రహదారులను కోట్ల రూపాయల నిధులతో వేయించడం జరిగిందన్నారు.రహదారుల విషయంలో మండల ప్రజలు ఊహల్లో కూడా లేని జాతీయ రహదారిని మంజూరు చేయించడం జరిగిందని ఆయన అన్నారు.పేద ప్రజల వైద్యం కోసం శేషారెడ్డి వైద్యశాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.అలాగే గ్రామ గ్రామానికి ఆరోగ్య కేంద్రాలను,పేద పిల్లల చదువుల కోసం పాఠశాలలను మంజూరు చేయించడం జరిగిందన్నారు.బలపాలపల్లెకు అయ్యలచెరువు నుండి ప్రత్యేక రోడ్డు వేయడం జరిగిందన్నారు.ప్రతి పేదవాడికి భూమి ఉండాలనే ఉద్దేశ్యంతో అర్హులైన వారందరికి గ్రామంలో భూపంపిణీ చేయడం జరిగిందన్నారు.ఇలా అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్న ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అనుక్షణం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్న విషయాన్ని గుర్తించాలన్నారు.ఎవరెన్ని చెప్పినా అభివృద్ధి,సంక్షేమానికి కట్టుబడి పనిచేసేవారికే వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆయన కోరారు.వారితోపాటు స్థానిక నాయకులు ఎద్దులన్న,మాజీసర్పంచ్ సుబ్రహ్మణ్యం,మురళీకృష్ణ,నాగరాజు,తిరుమలేశ్వరరెడ్డి,నాగేశ్వరరావు, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్నకు ఘననివాళి

**బేతంచెర్ల, జనవరి11, ప్రభాతవార్త:** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పారదోలేందుకు రేనాటి గడ్డలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైన్యాధిపతిగా పనిచేసిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న 216 జయంతి సందర్భంగా బుధవారం బేతంచెర్ల వడ్డెర సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.పట్టణ సమీపంలోని అయ్యలచెరువులోని ఒక ప్రైవేట్ కార్యాలయంలో వడ్డెర సంఘం మండల కన్వీనర్ దేరంగుల సుబ్బరాయుడు,గౌరవాధ్యక్షులు మక్కల సుబ్బరాయుడు,వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లంక సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికంగా,విద్యపరంగా,ఆర్థికంగా వెనుకబడిన వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు వడ్డెరులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 55లక్షల మంది వడ్డెరులు ఉన్నా ఏ రాజకీయ పార్టీ వడ్డెర సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలులేవన్నారు.ప్రభుత్వాలు,రాజకీయ పార్టీలు వడ్డెరులను ఓట్ల కోసం వినియోగించుకుని ఆ తరువాత వదిలేస్తున్నాయని వారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరుల కార్పొరేషన్ ద్వారా బ్యాంకు రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.వడ్డెరుల కులవృత్తి అయిన మైన్స్‌ను వడ్డెరులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.వడ్డెరుల పిల్లలు చదువుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఆర్థికపరంగా వెనుకబడిన వడ్డెరులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మురళీ,లాలప్ప,శివరంగడు,తిరుమలేష్,చల్లా రాజు,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానం విద్యార్థులకు మరణ శాసనం

### :- కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి మనోజ్ ఆజాద్

**కర్నూలు విద్య, జనవరి 11, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థులకు మరణ శాసనం అని పీడీఎస్‌యూ కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి మనోజ్ ఆజాద్ అన్నారు. బుధవారం కర్నూలు పట్టణంలో నూతన విద్యా విధానం అమలుపై జిల్లా సదస్సు జిల్లా అధ్యక్షుడు అఖండ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కర్ణాటక విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి మనోజ్ ఆజాద్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కె.భాస్కర్‌లు మాట్లాడుతూ మోడీ,షాలు ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఒకే విద్య విధానం పేరుతో ప్రాంతీయ భాషలను ప్రమేయం లేకుండా హిందీ,సంస్కృతం భాషలను విద్యార్థులపై రుద్దుతున్నారన్నారు. విద్యార్థులకు ప్రశ్నాపత్రం పరాక్ అనే ప్రవేట్ సంస్థకు అప్పజెప్పి విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రాలకు స్వతంత్రతను లేకుండా విద్యావిధానాన్ని అమలు చేయడం ద్వారా విద్యార్థులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని అన్నారు. యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ విదేశీ యూనివర్సిటీల ఒప్పందాన్ని కుదుర్చుకుందని దీనివల్ల ఉన్నత విద్య అందని ద్రాక్షాలా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకొని 3,4,5 తరగతుల విలీన పక్రియను ఆపాలని దానికి సంబంధించి 84,85,117 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగ బావ ప్రకటన హరింప చేసే జీవో నెంబర్ 1 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది,నగర కార్యదర్శి రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

## డి.టి.యఫ్.క్యాలెండర్ విడుదల చేసిన సర్పంచ్

**నందికొట్కూరు, జనవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో సర్పంచ్ జనార్ధన్‌గౌడ్ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డైరి మరియు 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో డి.టి.యఫ్. నాయకులు రోషన్న మాట్లాడుతు టి.డి.యఫ్.నాయకత్వం నిరంతరం ఉపాధ్యా సమస్యలపైనే పోరాడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు ధోరణి విడనాడి వేతనాలు సకాలంలో ఇవ్వాలని, అలాగే ఉపాధ్యాయుల సమస్యలను సానుకూలంగా స్పంధించి వెంటనే పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటియఫ్ నాయకులు యాషిన్ అలీసాబ్, ప్రధానోపాధ్యాయులు నటరాజేశ్వరయ్య, విజయానందరెడ్డి, సచివాలయం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ రామాంజనేయులు, మరియు పారిశుధ్య కార్మికులు హేమలత, నాగలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

